
RNI : APTEL/2021/80255

# గరుడ ధాత్రి

GARUDA DHATRI DAILY తెలుగు దిన పత్రిక

GARUDA TELUGU NEWS

పబ్లిషర్ తిరుపతి, చిత్తూర్, అనంతపురం, కర్నూల్, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణ, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి,విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం.. సంపుటి : 06 సంచిక : 80 ఆదివారం 12 ఏప్రిల్ 2026



## మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి

**ఘనంగా నివాళులర్పించిన సీఎం చంద్రబాబు, మంత్రులు**

**అమరావతి, ఏప్రిల్ 11 గరుడధాత్రి :** సామాజిక విప్లవ పితామహుడు, గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ఘనంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌తో పాటు పలువురు మంత్రులు ఆ మహనీయుడికి ఘన నివాళులర్పించారు. పూలే జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించి, రాష్ట్రవ్యాప్తంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటోంది. సోషల్ మీడియా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు స్పందిస్తూ, కుల వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల మరియు మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన పూలే మనకు ఎప్పటికీ ఆదర్శమని పేర్కొన్నారు. "విద్య లేనివాడు వివేకం కోల్పోతాడు, వివేకం లేనివాడు నైతికత కోల్పోతాడు, నైతికత లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడు" అన్న పూలే బోధనలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, ఆయన చూపిన బాటలో నడవడం మన సామాజిక బాధ్యత అని పిలుపునిచ్చారు. మంత్రి నారా లోకేశ్ కూడా పూలే స్మృతికి నివాళులర్పిస్తూ, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన మరియు దళితుల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషిని కొనియాడారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులకు 'డ్రై రేషన్' పంపిణీ

**ఏపీ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం**



**అమరావతి, ఏప్రిల్ 11 గరుడధాత్రి:** వేసవి సెలవుల కారణంగా ప్రభుత్వ పాఠశాలలు మూతపడినప్పటికీ, విద్యార్థులకు పౌష్టికాహారం నిలిచిపోకూడదనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం 'డ్రై రేషన్' పంపిణీకి శ్రీకారం చుట్టింది. సాధారణంగా పాఠశాలలు ఉన్నప్పుడు మాత్రమే అందే మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని, వేసవి సెలవుల్లో కూడా కొనసాగించాలని ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ముఖ్యంగా అనంతపురం, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, మరియు ప్రకాశం జిల్లాల్లోని కరువు ప్రభావిత ప్రాంతాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ జిల్లాల్లోని 51 కరువు మండలాలను ఎంపిక చేసి, 1 నుండి 9 తరగతుల వరకు చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ ఈ డ్రై రేషన్‌ను అందజేస్తున్నారు. ఈ పథకం అమలులో భాగంగా విద్యార్థుల తరగతిని బట్టి రేషన్‌ను నిర్ణయించారు.

➢ మిగతా 2వ పేజిలో..

## క్లీన్ పాలిటిక్స్, పాజిటివ్ ఓటింగ్ లక్ష్యంగా టీడీపీ

### కార్యకర్తలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి, ఏప్రిల్ 11 గరుడధాత్రి :** రాజకీయాల్లో విలువలను కాపాడుకుంటూ, క్లీన్ పాలిటిక్స్ మరియు పాజిటివ్ ఓటింగ్‌ను పెంచడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతున్న చంద్రబాబు, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలతో కలిసి కాఫీ తాగుతూ రాజకీయ భవిష్యత్తుపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. గత రాజకీయ పరిణామాలు, ప్రస్తుత ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు భవిష్యత్తు ప్రణాళికలపై కార్యకర్తలకు క్షుణ్ణంగా వివరించారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను, ప్రత్యర్థి పార్టీల దుర్మార్గపు విమర్శలను సామాన్య కార్యకర్తలు కూడా ధీటుగా ఎదుర్కొనేలా మరియు మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని కోరారు. ముఖ్యంగా, అమరావతి అభివృద్ధిని ఉదాహరణగా చూపిస్తూ, హైదరాబాద్‌ను ఎలాగైతే ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్ట్ మరియు ఐటీ రంగాలు ఆదాయ వనరులుగా మార్చాయో, అమరావతి కూడా అదే రీతిలో అభివృద్ధి చెందుతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను, ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఇక కార్యకర్తల సంక్షేమం కోసం అత్యంత కీలకమైన 'ఇ3' (జు3) కార్యక్రమాన్ని త్వరలో అమలు చేయనున్నట్లు ప్రకటించారు. నీతి, నిజాయితీలతో పార్టీ కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్' (జ్ఖ్రఊఘ్శ్రీ జుఐశీఅశీఎఱఎ జుఎజూశీషవతీఎవత్) కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

➢ మిగతా 2వ పేజిలో..

## హోర్ముజ్ జలసంధిని దాటిన భారత నౌక 'జగ్ విక్రమ్'

### గల్ఫ్ మార్గంలో సాధారణ స్థితివైపు అడుగులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 గరుడధాత్రి :**
అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో, భారతీయ నౌకల రాకపోకలకు మార్గం సుగమమైంది. ఈ ఒప్పందం తర్వాత తొలిసారిగా ఒక భారతీయ రిజిస్టర్డ్ నౌక 'జగ్ విక్రమ్' హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ (ల్రా+) సరకుతో ముంబైకి చెందిన గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందిన ఈ మధ్యస్థాయి నౌక, శుక్రవారం రాత్రి జలసంధిని దాటి శనివారం మధ్యాహ్నం నాటికి హోర్ముజ్‌కు తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌక మరికొద్ది రోజుల్లోనే భారత్‌కు చేరుకోనుంది. మార్చి నెల నుండి ఇప్పటివరకు హోర్ముజ్ జలసంధిని దాటిన

➢ మిగతా 2వ పేజిలో..

## తెలుగు రాష్ట్రాల్లో ఐటీడీఏల బలోపేతంపై కేంద్రం సమీక్ష

- **గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ**

**హైదరాబాద్, ఏప్రిల్ 11 గరుడధాత్రి**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఐటీడీఏల పనితీరును మెరుగుపరిచేందుకు, వాటిని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్‌లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఒకరోజు కార్యశాలను నిర్వహించింది. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డా. వర్నాలి దేకా ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో, గిరిజన సాంస్కృతిక–శిక్షణా సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల పాల్గొని రెండు రాష్ట్రాల నుంచి వచ్చిన గిరిజన సంక్షేమ శాఖ మరియు ఐటీడీఏ అధికారులకు స్వాగతం పలికారు. ఈ కార్యశాలలో ఐటీడీఏల ప్రస్తుత పరిస్థితి, నిధుల వినియోగం, మరియు వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ పద్ధతులపై సుదీర్ఘంగా చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, జీవనోపాధి కల్పన మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

➢ మిగతా 2వ పేజిలో..

## ఇస్లామాబాద్‌లో అమెరికా-ఇరాన్ ప్రతినిధుల కీలక చర్చలు

- **ట్రంప్ తీవ్ర హెచ్చరికలు**

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 11 గరుడధాత్రి:**
అమెరికా, ఇరాన్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో, పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇస్లామాబాద్‌లో కీలక చర్చలు ప్రారంభమయ్యాయి. రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్న తరుణంలో, ఈ చర్చలు ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.



➢ మిగతా 2వ పేజిలో..

## అమెరికా-ఇరాన్ చర్చల నేపథ్యంలో ట్రంప్ వ్యూహం

- **చమురు ఎగుమతులపై ప్రపంచ దేశాలకు పిలుపు**

**వాషింగ్టన్/ఇస్లామాబాద్, ఏప్రిల్ 11 గరుడధాత్రి**
ఇరాన్‌తో శాంతి చర్చలు ప్రారంభం కావడానికి ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చమురు ఎగుమతులపై కీలక ప్రకటన చేశారు. ప్రపంచంలోనే అత్యంత నాణ్యమైన చమురు, గ్యాస్ తమ వద్ద అందుబాటులో ఉన్నాయని, వాటిని కొనుగోలు చేసేందుకు ప్రపంచ దేశాలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రష్యా, సౌదీ అరేబియా వంటి ప్రధాన చమురు ఆర్థిక వ్యవస్థల కంటే అమెరికా వద్దే అత్యధిక నిల్వలు ఉన్నాయని పేర్కొన్న ట్రంప్, అమెరికా తీరానికి వస్తున్న చమురు ట్యాంకర్ల కోసం తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రపంచంలో ఏ ప్రాంతానికైనా ఇంధనాన్ని ఎగుమతి చేసేందుకు సిద్ధమని ప్రకటించడం ద్వారా, ఇంధన మార్కెట్లో తన పట్టును చాటుకునే ప్రయత్నం చేశారు. మరోవైపు, ఇస్లామాబాద్‌లో అమెరికా–ఇరాన్ ప్రతినిధుల మధ్య జరగాల్సిన చర్చలు ఆశించిన స్థాయిలో వేగం పుంజుకోలేదు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలోని బృందం ఇస్లామాబాద్ చేరుకుని నాలుగు గంటలు దాటినప్పటికీ, ఇరాన్ ప్రతినిధులతో నేరుగా చర్చలు ఇంకా మొదలుకాలేదు. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ఇప్పటికే వాన్స్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రస్తుతం ఇరాన్ అధికారులు పాకిస్థాన్ ప్రతినిధులతో సంప్రదింపులు

➢ మిగతా 2వ పేజిలో..

గరుడ ధాత్రి
ఆదివారం 12 ఏప్రిల్ 2026

# పూలే - సామాజిక ఉద్యమ స్ఫూర్తి చిహ్నం

◆ **డా.యం.ఉమేష్ రావు, కోట చంద్రశేఖర్.**

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 11(గరుడధాత్రి):**

అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, కుల వివక్ష లేని సమాజ స్థాపనే లక్ష్యంగా అలుపెరగని పోరాటం చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే... సామాజిక ఉద్యమ స్ఫూర్తి చిహ్నం అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ కొనియాడారు. ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతి రావు పూలే 200 వ జయంతిని పురస్కరించుకొని ఈరోజు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఆధ్వర్యంలో స్థానిక 18 వ వార్డు పరిధిలోని పూసల వీధి కూడలిలో పూలే చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించిన అనంతరం అందరికీ అంబలి పంపిణీ చేశారు.



**స్త్రీ విద్యకు పునాదులు వేసిన తొలితరం దార్శనికులు - పూలే**

పూలే చూపిన స్ఫూర్తిదాయకమైన మార్గంలో నడుస్తూ, స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, దాని తర్వాతనే రాష్ట్రంలో బీసీలకు నిజమైన రాజ్యాధికారం లభించిందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రాజకీయ రంగప్రవేశానికి ముందు వరకు అధికార వ్యవస్థ కొద్ది వర్గాలకే పరిమితమై ఉండేదని, మండల వ్యవస్థను ప్రవేశపెట్టి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని వివరించారు. అంతకుముందు ఉన్న రాజరిక, వంశపారంపర్య రాజకీయాలకు చరమగీతం పాడి, సాధారణ వ్యక్తులను కూడా మంత్రుల స్థాయికి ఎదిగేలా అవకాశాలు కల్పించిన మహా నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. స్వర్గీయ యన్టీఆర్ ఆశయ స్ఫూర్తితోనే బీసీల సాధికారతకు సియం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, గాండ్ల తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, నూర్ మొహమ్మద్, గాజుల భగత్, సంజాకుల మురళీకృష్ణ, యస్వీ. రమణ, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, ఆనంద్ గౌడ్, చంద్రబాబు, శ్రీనివాస్, కృష్ణమూర్తి, గంగనపల్లి రమేష్, సులేమాన్, ప్రభాకర్, భార్గవ్, చంద్రశేఖర్, చలపతి, తేజ, దండపాణి, కృష్ణయ్య, గోపీ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళు లర్పించిన సీఎం చంద్రబాబు

**కుప్పం,ఏప్రిల్ 11 (గరుడధాత్రి):**



మహాత్మ జ్యోతిరావు పూలేకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు సవిత, అనగాని సత్యప్రసాద్లతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన అసమాన పోరాటాన్ని, సేవలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు, బీసీ నేతలు కూడా పాల్గొని పూలే ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సామాజిక సంస్కర్తగా ఆయన వేసిన బాట నేటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న నేతలకు సన్మానం

**కుప్పం,ఏప్రిల్ 11 (గరుడధాత్రి):**




కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న నేతలను సన్మానించారు. స్థానిక బైపాస్ రోడ్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, పార్టీ ఇంచార్జ్ మునరత్నంలు ప్రతిభ కనపరిచిన నేతలను సన్మానించి, అభినందించారు. కుప్పం రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, శాంతిపురం మండల పార్టీ అధ్యక్షులు ఉదయ్ కుమార్ నాయుడు, కుప్పం మున్సిపల్ 10 క్లస్టర్ ఇంచార్జ్ సోమశేఖర్ లను సన్మానించారు. కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పలమనేరు మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ్ బ్రాండ్ అంబాసిడర్‌గా నరసింహులు నియామకం

◆ **పి.పి.ఎస్, ఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**

**పలమనేరు, ఏప్రిల్ 11 (గరుడధాత్రి):**

పలమనేరు మున్సిపాలిటీని స్వచ్ఛతలో అగ్రగామిగా నిలిపేందుకు మున్సిపల్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. పలమనేరు పరిరక్షణ సమితి (పి.పి.ఎస్) అధ్యక్షుడు టి.ఎల్. నరసింహులును మున్సిపాలిటీ “స్వచ్ఛ సర్వేక్షణ్ బ్రాండ్ అంబాసిడర్”గా నియమించింది. ఈ సందర్భంగా శనివారం స్థానిక ఎన్జీఓ హోమ్‌లో పి.పి.ఎస్, ఎన్జీఓ సంఘం ప్రతినిధులు ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మాన అనంతరం టి.ఎల్. నరసింహులు మాట్లాడుతూ... పట్టణంలో పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులతో సమన్వయం చేసుకుంటూ అంకితభావంతో పనిచేస్తానన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పలమనేరు పరిరక్షణ సమితి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి కి, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ (ఆర్.డి.ఓ) మరియు మున్సిపల్ కమిషనర్ కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నరసింహులు నియామకం పట్టణ అభివృద్ధికి దోహదపడుతుందని ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు, పి.పి.ఎస్ ప్రధాన కార్యదర్శి వి. నారాయణ ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో ప్రజల హితం కోరి మరిన్ని మంచి కార్యక్రమాలు జరగాలని వారు కోరుకున్నారు.



ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రామచంద్ర, సన్నీ రాజు, రాఘవయ్య, శ్రీపురం సీతారామయ్య, పొన్నుడి, రెడ్డెప్ప నాయుడు, నాగప్ప, జగన్నాథ్, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, దొరస్వామి, సాంబయ్య, వీరభద్ర గౌడు తదితరులు పాల్గొన్నారు.

# పులిగుండు ప్రాంతాన్ని పర్యాట కేంద్రాల అభివృద్ధికి కృషి చేసిన ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం విప్ డాక్టర్ విఎం థామస్

**కార్వేటినగరం ఏప్రిల్ 11 (గరుడధాత్రి):**

పెనుమూరు మండలం, గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని పులిగుండు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు 79.03 ఎకరాల భూమిని కేటాయించినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ చారిత్రాత్మక నిర్ణయం ద్వారా పులిగుండు ప్రాంతం రాష్ట్ర పర్యాటక పటంలో ప్రత్యేక స్థానం సంపాదించడంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రాంతీయ ఆర్థిక పురోగతికి ఎంతో దోహదపడుతుంది. ప్రకృతి సౌందర్యంతో ప్రసిద్ధి చెందిన పులిగుండు ప్రాంతం అభివృద్ధి చెందడం గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రజలకు గర్వకారణం. ఈ అభివృద్ధి కార్యక్రమానికి సహకరించిన గౌరవ ముఖ్యమంత్రికి, డిప్యూటీ సీఎంకి, మంత్రి నారా లోకేష్‌కి, రాష్ట్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరఫున నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం విప్ డాక్టర్ థామస్.



## చురుగ్గా మై టిడిపి ఆప్ వాడకం పట్ల అభినందనలు

**కుప్పం,ఏప్రిల్11 (గరుడధాత్రి):**



మై టిడిపి ఆప్ చురుగ్గా ఉపయోగిస్తున్నందుకు జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ప్రశంసా పత్రం పంపారు. కుప్పం నియోజకవర్గం కుప్పం మున్సిపల్ పరిధిలోని 16వ వార్డుకు చెందిన శ్యాంసుందర్‌కు టిడిపి అధిష్టానం ఈ ప్రశాంతి పత్రాన్ని పంపింది. ఈ ప్రశంసాపత్రాన్ని ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ శ్యాంసుందర్ కు అందజేసి అభినందించారు.

## కుప్పంలో మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

◆ **పర్యావరణానికి హాని కలిగించే సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకండి.**

◆ **పట్టుబడితే అమ్మిన వాడిన వారికి పెనాల్టీలు విధిస్తాం.**

**కుప్పం,ఏప్రిల్ 11 (గరుడధాత్రి):**




కుప్పం మున్సిపల్ కమిషనర్ వి. శ్రీనివాసరావు శనివారం మున్సిపల్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పర్యావరణానికి హాని కలిగించే సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేయాలని ఆయన దుకాణదారులకు విజ్ఞప్తి చేశారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మిన, వాడిన వారికి కూడా పెనాల్టీలు విధిస్తామని హెచ్చరించారు. దుకాణాల్లో, కాయగూరల షాపులలో, హోటల్లో మున్సిపల్ కమిషనర్, సానిటరీ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాల్లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకంపై దుకాణదారులకు అవగాహన కల్పిస్తూ ఇకనుండి ఇటువంటి ప్లాస్టిక్‌ను అమ్మిన వారికి, వాడిన వారికి పెనాల్టీ వేయడం జరుగుతుందని ప్రజలు దయచేసి ప్లాస్టిక్ వాడరాదని తెలియజేశారు. ముఖ్యంగా హోటల్ వారు ప్లాస్టిక్ వేసి ఇడ్లీ ఉడికించరాదని, కాయగూరల షాపుల్లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కాకుండా బయోడిగ్రేడబుల్ కవర్లు మాత్రమే వాడాలని, ఇకనుండి ప్రతిరోజు మున్సిపల్ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారని ప్రజలు, దుకాణదారులు దయచేసి సహకరించాలని తెలియజేశారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా కుప్పం రూరల్ మండలం

◆ **పార్టీ అధ్యక్షులు రాజగోపాల్‌ను అభినందించిన టిడిపి నేతలు**

**కుప్పం,ఏప్రిల్ 11 (గరుడధాత్రి):**



చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కుప్పం రూరల్ మండలం ముందంజలో వుంది. దీంట్లో ఇటీవల విజయవాడలో ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమావేశంలో పార్టీ అధ్యక్షులు రాజగోపాల్‌ను ముఖ్యమంత్రి అభినందించారు. స్థానిక బైపాస్ రోడ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశం సందర్భంగా రాజగోపాల్‌ను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, పార్టీ ఇంచార్జ్ మునిరత్నం, టిడిపి ప్రధాన నాయకులు సురేష్ బాబు, ప్రధాన నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతి రావు పూలేకి జయంతి నివాళులు.. బిజెపి నేతలు

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 11 (గరుడధాత్రి):**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సూచనల మేరకు మహాత్మ జ్యోతిరావు పూలేకి శ్రీకాళహస్తి పట్టణం లోని పాత బస్టాండ్ సర్కిల్ దగ్గర ఆ మహానుభావునికి నివాళులు అర్పించడం జరిగనది. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్ మాట్లాడుతూ.. 1827సంవత్సరం మహారాష్ట్ర సతాలి జిల్లా నందు పూల వ్యాపారం కుటుంబంలో జన్మించి గొప్ప సామాజిక సంస్కర్త, విద్యా వేత్త అయిన పూలే భారత స్వాతంత్రానంతరం ఆ రోజుల్లో ఉన్న కుల వివక్ష, అంటరాని తనం లింగ వివక్ష కు వ్యతిరేకంగా పోరాడి, బాలికలకు విద్య అవసరమని తన సతీమణి సావిత్రి బాయి పూలే తో కలిసిమొదటగా మహిళలకు విద్యాలయం స్థాపించిన గొప్ప వ్యక్తి అని, మహిళలు పురుషులతో సమానమని లింగ వివక్ష చూపకూడదని, దళిత బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన చిరస్మరణీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల కోసం దళిత అనే పదాన్ని వాడారు. అయన చేసిన సామాజిక సేవకు గుర్తింపుగా 1888 సంవత్సరములో మహాత్మాఅనే బిరుదుని ప్రదానం చేశారు. గులాం గిరి, రైతు వాగ్దానం రచనల ద్వారా సమాజంలోని అన్యాయాలను ఎండ గట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేళా గారం సుబ్రహ్మణ్యం రెడ్డి, కొండేటి గోపాల్, సీనియర్ నాయకులు గరికపాటి రమేష్ బాబు, జీవీ అమర్నాథ్, కన్నా వెంకటేశ్వర్లు, పట్టణ దళిత మోర్చా అధ్యక్షులు గాదెపాకుల యతీష్, యశ్వంత్, పునీత్, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

గరుడ ధాత్రి
RNI : APTEL/2021/80255
ఆదివారం 12 ఏప్రిల్ 2026

## కుప్పంలో బిజెపి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



**కుప్పం,ఏప్రిల్ 11 (గరుడ ధాత్రి న్యూస్):**
కుప్పంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే కు ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం కుప్పం పట్టణ నడిబొడ్డులోని గాంధీ విగ్రహం సర్కిల్లో జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. పూలమాల సమర్పించి నివాళులర్పించారు. కుప్పం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ తులసి నాథ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే కు నివాళు లర్పించారు.

## ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాలతో పుంగనూరులో ముమ్మర తనిఖీలు

**పుంగనూరు గరుడదాత్రి ప్రతినిధి శనివారం ఏప్రిల్ 11**





నేర రహిత సమాజమే లక్ష్యంగా చేపట్టిన ఈ 'కార్డన్ సెర్చ్' ఆపరేషన్, సుమారు 50 మంది పోలీసు సిబ్బంది బృందాలుగా విడిపోయి, కాలనీలోని ప్రతి సందును, ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించడంతో పాటు, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించేందుకు రికార్డులను పరిశీలించారు. సోదాలు కేవలం తనిఖీలతోనే ముగిసిపోలేదు. పుంగనూరు అర్బన్ సీఐ బి. సుబ్బరాయుడు వెల్లడించారు. కాలనీ వాసులతో నేరుగా ముచ్చటించి భద్రతపై భరోసా కల్పించారు. మీ వీధిలో అపరిచితులు తచ్చాడుతున్నా, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు ఈ వేసవికాలంలో జాగ్రత్తలు తీసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చని అవగాహన కల్పించారు. ఈ ఆపరేషన్‌లో పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ తో పాటు ఎస్సైలు, అన్సర్ భాష, రమణ, చంద్రశేఖర్, రమేష్,మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త

**కుప్పం,ఏప్రిల్ 11 (గరుడ ధాత్రి న్యూస్):**



కుప్పం పురపాలక సంఘ పరిధిలోని సామగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు గిరిజశ్రీ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. తెలుగు ఉపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త, సామాజిక విప్లవ కారుడన్నారు.చదువే ప్రగతికి మూలమని గుర్తించి బాలికల కోసం, అణచివేయబడ్డ వర్గాల కోసం పూలే దంపతులు పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం విధార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్, సాయిగిరీష్, విజయనిర్మల, రోజా రమణి, గాయత్రీ దేవి, శాంత, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు పంచాయతీ మునిపల్లి గ్రామస్తుల తాగునీటి కష్టాలకు చెక్!



**బైరెడ్డిపల్లి గరుడదాత్రి ఏప్రిల్11**
బైరెడ్డిపల్లి మండలం లోని మునిపల్లిలో గత రెండు నెలలుగా త్రాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామస్థులు త్రాగునీటి కష్టాలు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మండల టి.డి.పి. అధ్యక్షుడు కిషోర్ గౌడు దృష్టికి తీసుకువచ్చారు.డినిపైనాఆయన వెంటనే స్పందించి చర్యలకు శ్రీకారం చుట్టారు. గ్రామానికి కొత్త మోటారు మరియు పైపులను మంజూరు చేయించారు. మునిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కొత్త మోటారు మరియు తాగునీటి సరఫరా వ్యవస్థను శనివారం కిషోర్ గౌడు స్వయంగా ప్రారంభించారు. నీటి ఎద్దడి తీర్చినందుకు ముఖ్యంగా గ్రామస్థులు, మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ కిషోర్ గౌడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం శెట్టి , మరియు పంచాయతీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ ఓబులేశ్వర స్వామికి ప్రత్యేకపూజలు



**బైరెడ్డిపల్లి గరుడదాత్రి ఏప్రిల్11**
బైరెడ్డిపల్లి మండలంలోని మురారిపల్లి లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి మూలవర్లకు అర్చకులు తిప్పయ్యచార్యులు బృందం చే పంచామృత అభిషేకం శాస్త్రోక్తంగా చేపట్టారు.అనంతరం శ్రీదేవి,భుదేవి సమేత శ్రో ఓబులేశ్వరస్వామి మూలవర్లకు విశేష అలంకారంలో తీర్చిదిద్దే పూజలు చేపట్టి మంగహారతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయదార్లు, భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు




**పలమనేరు, ఏప్రిల్ 11 ( గరుడ ధాత్రి ) :**
అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు పలమనేరు పట్టణంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక టవర్ క్లాక్ సర్కిల్ వద్ద బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి రమణమూర్తి ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.
ఈ సందర్భంగా అద్దంకి రమణమూర్తి మాట్లాడుతూ... సమాజంలోని అసమానతలు రూపుమాపడానికి, అణగారిన వర్గాల హక్కుల కోసం పూలే అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. విద్య ద్వారానే అభ్యున్నతి సాధ్యమని నమ్మి, తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో పాఠశాలలు స్థాపించి స్త్రీ విద్యకు, బాల్య వివాహాల నిర్మూలనకు ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, పట్టణ సీఐ మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు. అలాగే జిల్లా అధ్యక్షులు పూలే గోవిందస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడదేశి వెంకటరమణ, జిల్లా కార్యదర్శి దేరంగుల సుబ్రహ్మణ్యన్, లక్ష్మీపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పి.ఆనంద్ గౌండర్, నంజుండప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ఆర్.బి.సి. కుట్టి, రూపేష్, గిరి, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, దీపికా కృష్ణమూర్తి గౌడ్, త్యాగరాజుల శెట్టి, అశోక్ కుమార్, ఉదయ్ కుమార్, విజయ్ గౌండర్, బాలాజీ యాదవ్, బాలసుబ్రమణ్యం, రెడ్డప్ప, ఎల్లప్ప, శ్రీనివాసులు, మెకానిక్ రవి, నాగరాజు గౌడ్ తదితర బీసీ నాయకులు, ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జయంతి వేడుకల అనంతరం విచ్చేసిన భక్తులకు, ప్రజలకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు.

## ఉచిత కంటి పరీక్షా శిబిరాలు పేదలకు ఓ వరం

- **భారీ కంటి శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.**
- **సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిబిరం.**




**కుప్పం,ఏప్రిల్ 11 (గరుడ ధాత్రి న్యూస్):**
సర్వేంద్రియానం నయనం ప్రధానం అని పెద్దలన్నారని, ఉచిత కంటి పరిక్షా శిబిరాలు పేదలకు ఓ వరం లాంటిదని ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. శనివారం స్థానిక ఎం.ఎఫ్.సి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సాయిమాత సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై మరియు శ్రీ అరవింద్ కృష్ణస్వామి సీఈఓ మెదలైటిక్ యఎస్‌ఏ, జిల్లా అందత్వ నివారణ సంస్థ సహకారంతో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్వేంద్రియానం నయనం ప్రధానమని కంటి చూపు లేకపోతే మనిషి జీవితం అంధకారమని అలాంటి పరిస్థితుల్లో ఉచిత కంటి పరీక్ష శిబిరాలు ద్వారా కంటి చూపు ఇవ్వడం గొప్ప సేవ కార్యక్రమాన్ని కొనియాడారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై వారు చేస్తున్న ఉచిత కంటి ఆపరేషన్లు నిజంగా పేద మరియు గ్రామీణ ప్రాంత ప్రజలకు వరమని ఆసుపత్రి యాజమాన్యాన్ని సిబ్బందిని అభినందించారు . మొబైల్ ఆపరేషన్ థియేటర్ ద్వారా కంటి ఆపరేషన్లు అత్యంత ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించి అతి తక్కువ సమయంలో చేసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, సురేష్ బాబు ,డి బి ఎస్ డాక్టర్ అర్పిత, గంగాధర్, గజేంద్ర కుమార్ వర్మ, రంజిత్ , మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కౌన్సిలర్లు హంస సోమశేఖర్, సోమశేఖర్, వేలు కడ అడ్వైజరి మెంబర్స్ రాజకుమార్, సతీష్, సుగుణమ్మ , మరియు నాయకులు సత్యేంద్ర శేఖర్,ఆనంద రెడ్డి, కన్నన్, వేణు,తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కిషోర్ గౌడు




**బైరెడ్డిపల్లి గరుడదాత్రి ఏప్రిల్11**
బైరెడ్డిపల్లి మండలంలోని కొత్తూరు గ్రామపంచాయతీ మునిపల్లి ప్రాథమిక పాఠశాలను శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిషోర్ గౌడు ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్నం భోజనం మరియు పాఠశాలలోని మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్ర మంలో ఆయనతోపాటు మండల ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం శెట్టి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## న్యాక్ నాణ్యత ప్రమాణాలు మరియు గుర్తింపు సంస్కరణలపై అవగాహన సదస్సు

**కుప్పం,ఏప్రిల్ 11 (గరుడ ధాత్రి న్యూస్):**




కుప్పం ఇంజనీరింగ్ కళాశాల సర్ సివి రామన్ ఆడిటోరియంలో ఐక్యూఏసి ఆధ్వర్యంలో నాణ్యతా ప్రమాణాలు మరియు గుర్తింపు సంస్కరణలు అనే అంశంపై ఒకరోజు వర్క్ షాప్ శనివారం విజయ వంతంగా నిర్వహిం చబడింది. గాంధీ గ్రామ్ గ్రామీణ సంస్థ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) నుండి ఎమిరేట్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం జి సేతురామన్ రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్నారు ఆయన నాక్ యొక్క బైనరీ అక్రిడిటేషన్ విధానం నాణ్యత ప్రమాణాలు మరియు గుర్తింపు ప్రక్రియలో ఇటీవల జరిగిన సంస్కరణలపై విశదంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఆర్ అండ్ డి డైరెక్టర్, విభాగాధిపతులు మరియు కుప్పం ఇంజనీరింగ్ కళాశాల కుప్పం డిగ్రీ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ ద్వారా సంస్థ నాణ్యతను మెరుగుపరచడం మరియు నవీకరించిన నాక్ మార్గదర్శకాలతో అనుసంధానం సాధించడానికి విలువైన మార్గ నిర్దేశం లభించింది పాల్గొన్న వారందరికీ చురుకైన భాగస్వామ్యం సంస్థ యొక్క విద్యా ప్రతిష్ట మరియు నిరంతర నాణ్యత అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటును ప్రతిభంభించింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ


**కుప్పం,ఏప్రిల్ 11 (గరుడ ధాత్రి న్యూస్):**



గుడిపల్లి మండలంలో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారులకు పార్టీ నాయకులు పంపిణీ చేశారు. గుడిపల్లి మండలం కనుమనపల్లిలో 1,18,491 రూపాయలు చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల టిడిపి అధ్యక్షులు సుబ్రమణి, ప్రధాన కార్యదర్శి సురేష్, యూనిట్ ఇంచార్జ్ రాఘవ, కెకె శ్రీనివాసులు, బాలు, లోకేష్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**రాము కుప్పం ఏప్రిల్ 11 గరుడదాత్రి న్యూస్**




సంఘ సంస్కర్త ప్రముఖ మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను రామకుప్పం మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటాల నుంచి పూజలు నిర్వహించిన అనంతరం జ్యోతిరావు పూలే అమర్ రహే అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటరమణ మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి ఆనంద రెడ్డి మాజీ సర్పంచులు పివి సీతాపతి గంట్ల గౌడు రామకృష్ణప్ప కడ అడ్వైజరీ కమిటీ మెంబర్ రఘు మాజీ ఎంపిటిసి టివి రవి తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పత్రు నారాయణ చారి మాజీ వైస్ ఎంపీపీ చిన్న కృష్ణ రెస్కో డైరెక్టర్ మనోహర్ నేతలు బిఎస్ మంజునాథ్ బాలు సుబ్రి ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ



**రాము కుప్పం ఏప్రిల్ 11 గరుడ దాత్రి న్యూస్**

రామ్ కుప్పంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల రూపంలో శనివారం తెలుగుదేశం పార్టీ నేతలు పంపిణీ చేశారు ముఖ్యంగా రామ్ కుప్పం కు చెందిన బి మురుగన్ 30 786 రూపాయలు మరియు బియ్యం వెంకటేష్ శెట్టి 58 824 రూపాయల చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటరమణ మాజీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి మాజీ సర్పంచులు పివి సీతాపతి జి రామకృష్ణ క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి యువనేత అవినాష్ రెడ్డి నేతలు బిఎస్ మంజునాథ్ సురేష్ బాలు పద్మమ్మ ఆదిల్ గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమైన ఆహారం-మంచి భవిష్యత్తుకు బాట

**కార్వేటినగరం ఏప్రిల్ 11 (గరుడ దాద్రి న్యూస్):**



ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల మంచి భవిష్యత్తుకు బాట వేయగలరని అంగన్వాడి సూపర్వైజర్ రోజా రమణి అన్నారు. కార్వేటి నగరం మండలం సురేంద్ర నగరం పంచాయతీలో దాసరి కండ్రిగ అంగన్వాడి కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8వ. పోషణ పక్ష వాడా ఏప్రిల్ 9 నుండి 23 వరకు నిర్వహించినున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది జీవితపు మొదటి ఆరు సంవత్సరాల్లో మెదడు అభివృద్ధి ని పెంపొందించడం అనే అంశాన్ని ప్రధానంగా తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా 0-2 సంవత్సరాల వయస్సు గల పిల్లల అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. పిల్లల్లో పెరుగుతున్న అనారోగ్య సమస్యలకు ప్యాకేజీ జంక్ ఫుడ్ అధిక స్కిన్ టైం ప్రధాన కారణంగా ఉంటుందని తెలిపారు. జింక్ ఫుడ్ వల్ల రక్తపోటు మధుమేహం జీర్ణ సమస్యలు పౌష్టికాహార లోపం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. అలాగే మొబైల్ టీవీ వినియోగం అధికమైతే మెదడు అభివృద్ధి ఆలస్యం నిద్రలోపం భాషలోపాలు ప్రవర్తన సమస్యలు ఉత్పన్నం అవుతుందని హెచ్చరించారు. అనంతరం పౌష్టికాహార వంటలను ప్రదర్శించి వంటకాల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాధితులు తల్లులు పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కార్యకర్తలు వరలక్ష్మి శాంతి పిల్లలు హాజరయ్యారు.

## కార్వేటి నగరంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**కార్వేటినగరం ఏప్రిల్ 11 (గరుడదాద్రి న్యూస్) :**

బలహీన వర్గాల దీనజన బాంధవుడు, సమసమాజ నిర్మాణ కృషీవలుడు, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి ప్రదాత శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలేలి జయంతి సందర్భంగా కార్వేటి నగరంలో ఉన్న మండల విద్యా వనరుల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. గంగాధర నెల్లూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డా.వియం థామస్ థామస్ ఆదేశాల మేరకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వడింగాడు రాజా జిల్లా ఉపాధ్యక్షులు రవియాదవ్ రవికుమార్ , హేమంత్ రెడ్డి , సోమశేఖర్, చెంగళరాయలు డిల్లిబాబు , గోపాల్ రాజు వేలాయుధం గౌడ్ చిరంజీవి డానియల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో జ్యోతిరావు పూలేకు నివాళులు

**కుప్పం,ఏప్రిల్ 11 (గరుడ ధాత్రి న్యూస్):**



కుప్పం బైపాస్ రోడ్ లోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో జ్యోతిరావు పూలే కు ఘనంగా నివాళులర్పించారు. శనివారం ఉదయం పార్టీ ప్రధాన కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల సమర్పించారు. జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, తెలుగుదేశం పార్టీ నాయకులు సురేష్ బాబు, ఎస్. రాజ్ కుమార్, సెల్వ రాజు,కె.కన్నన్, దామోదర నాయుడు, రాజగోపాల్, సత్యేంద్ర శేఖర్, వేణుగోపాల్ పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి తాలూకా జేఏసీ చైర్మన్‌గా చెంచు రత్నం యాదవ్



**తొట్టంబేడు ఏప్రిల్ 11(గరుడ,దాత్రీ న్యూస్) :**

ఏపీ జేఏసీ శ్రీకాళహస్తి తాలూకా ఎన్నికలు శనివారం నిర్వహించారు, జేఏసీ చైర్మన్ గా సి. చెంచు రత్నం యాదవ్,సెక్రెటరీగా సి. వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సహా చైర్మన్ గా కె. వెంకటాద్రి, వైస్ చైర్మన్లుగా శివ ప్రసన్న కుమార్, ప్రసాద్ రావు, వెంకయ్య .జాయింట్ సెక్రటరీలుగా రామదాసు, సందీప్ ఆనందబాబు ,హేమంభరధరరావు, ట్రెజరర్ గా శ్రీనివాసులు, ఈసీ మెంబర్లుగా అరుణ, పీజీ గణేష్ బాబు ,రాజశేఖర్, కన్నయ్య, దీపిక, నరేష్, గోపాల్, శ్రీదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో బిఎన్ కండ్రిగ మండలం, కేవీబి పురం మండలం, తొట్టంబేడు మండలం, ఏర్పేడు మండలం, శ్రీకాళహస్తి రూరల్,టౌన్ చెందిన సంఘ నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ చెంచు రత్నం యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా జేఏసీ చైర్మన్ సురేష్ బాబు, సెక్రెటరీ వెంకట ముని, రఘు తదితరులు పాల్గొన్నారు.

# 1, వ వార్డులో మెగా కార్డెన్ సెర్చ్

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11,(గరుడ దాత్రీ న్యూస్) :**

మాదకద్రవ్యాల నియంత్రణ చర్యల్లో భాగంగా పోలీసులు పట్టణంలోని 1వ వార్డు వియం పల్లిలో శనివారం మెగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు,పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్‌లు కలిసి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు,అనుమానాస్పద ప్రదేశాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు. సరైన రికార్డులు లేని 18 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు,ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు.గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజలు పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రజల సహకారం అవసరమని పోలీసులు సూచించారు. రౌడీషీట్ ఉన్న వారు ఎలాంటి నేరాలకు పాల్పడకూడదని హెచ్చరించారు. ఈ తనిఖీలలో శ్రీకాళహస్తి డి.ఎస్.పి నరసింహమూర్తి, టూ టౌన్ సీఐ నాగరాజు, శ్రీకాళహస్తి రూరల్ సీఐ ఇబ్రహీం, బీఎన్ కండ్రిగ సిఐ తిమ్మయ్య, వన్ టౌన్ ఎస్ఐలు రవి, స్వాతి. టూ టౌన్ ఎస్ఐలు రామాంజనేయులు, జ్యోతి. రూరల్ ఎస్ఐలు వెంకటేష్, ఇమ్మానుయేల్. బీఎన్ కండ్రిగ ఎస్సై హరిప్రసాద్, తొట్టంబేడు ఎస్సై బాలకృష్ణ. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు

**వెదురుకుప్పం. గరుడ దాద్రి న్యూస్ ఏప్రిల్ 11**



వెదురు కుప్పం మండలం కేంద్రంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డా.వి.ఎం థామస్, ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండల కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్లో వెదురుకుప్పం టిడిపి మండల అధ్యక్షులు మోహన్ మురళి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ దేవరాజు నాయుడు, పార్లమెంట్ కార్యానిర్వహక కార్యదర్శి చంగల్రాయిరెడ్డి,నియోజకవర్గ టిఎన్టిసి అధ్యక్షులు బాబు నాయుడు, క్లస్టర్ త్రీ కన్వీనర్ చంద్రబాబు రెడ్డి,క్లస్టర్ ఫోర్ కన్వీనర్ రమణారెడ్డి, మండల టిడిపి ఉపాధ్యక్షులు అక్కిం.మధు, మండల టిడిపి కారునిర్వాక కార్యదర్శి విక్రం రెడ్డి, యూనిట్ కన్వీనర్ లు భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ వర్మ,తిరుమలరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ బాలాజీ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటాద్రి నాయుడు,అనిల్, మాజీ సర్పంచ్ శశి ఆనంద్ రెడ్డి, నాయకులు పోతుగంటి వెంకటేష్, శ్రీరాముల నాయుడు, మాధవ నాయుడు, విష్ణువర్ధన్ రెడ్డి, నాగరాజరెడ్డి, ప్రశాంత్, ఏఎంసి రెడ్డి, కుమార్, తిమ్మరాజు, గాంధీ, చంద్రశేఖర్, అర్జున్ రామచంద్రయ్య, లోకనాథ్ రెడ్డి, నాగరాజు,కుప్పయ్య, జయచంద్ర, బీజేపీ నాయకులు హనుమంత్ రెడ్డి, సిద్దయ్య, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గిరిజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు కార్పొరేషన్‌లో మంత్రి నారాయణ దోపిడి

- **ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**
- **'మొక్కుబడి' మొక్కలతో రూ.60 కోట్లు మెక్కేస్తున్నారు.**
- **ఆధారాలతో సహా వెల్లడించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి**
- **నెల్లూరులోని వైయస్సార్‌సీపీ సిటీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి.**
- **48 వేల మొక్కలు నాటే పేరుతో రూ.60 కోట్ల లూటీకి మంత్రి నారాయణ స్కెచ్**
- **ఒక్కో మొక్కకు అక్షరాలా రూ.12 వేలు వ్యయం చేస్తున్నారు. మొదటి విడత 14,741 మొక్కలకు రూ.8 కోట్లు చెల్లింపు.**
- **ఒక్కో మొక్క, దాని ట్రీగార్డుకు రూ.5,446 వ్యయం. ఒక్కో మొక్కకి నీరు పోసే ఖర్చు రూ.6,888 ప్రైవేటు స్థలంలో పూల మొక్కలకు ట్రీ గార్డు పెట్టేసి బిల్లులు.**

**నెల్లూరు జిల్లా-గరుడ ధాత్రి:**

ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి పూర్తి వివరాల వెల్లడి: నెల్లూరు కార్పొరేషన్‌లో అమరావతి నిర్మాణాలకు మించి అవినీతి జరుగుతోందని, మొక్కుబడిగా మొక్కులు నాటి ఏకంగా రూ.60 కోట్ల ప్రజాధనం కొల్లగొడుతున్నారని వైయస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడించారు. నగరంలో మొక్కల నాటే కార్యక్రమం పేరుతో అమరావతిని మించిన భారీ దోపిడీకి మంత్రి నారాయణ వ్యూహ రచన చేశారని ఆయన తెలిపారు. నేరుగా ప్రజలకు ఉపయోగపడని పనులతో యథేచ్ఛగా ప్రజాధనాన్ని దోచేస్తున్నారని ఆక్షేపించారు. మరోవైపు కేవలం రూ.350 వాటర్‌బిల్లు చెల్లించకపోయినా, పేదల ఇళ్లకు వాటర్ పైపులు కట్ చేసి డమ్మీలు బిగించారని నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరాన్ని దోచేస్తున్న నారాయణ 'ఎన్' టీమ్: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నెల్లూరులో విచ్చలవిడితనం విపరీతంగా పెరిగిపోయింది. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి నారాయణ ఏర్పాటు చేసుకున్న 'ఎన్' టీమ్ నెల్లూరు నగరాన్ని దోచుకు తింటోంది. అవినీతి అనేది ఆనవాయితీగా మార్చేశారు. ఉపయోగం లేని పనులతో ప్రజల సొమ్మును బిల్లులుగా దోచుకుంటున్నారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ ప్రాజెక్టు, పెయింటింగ్స్, ట్రాఫిక్ సిగ్నల్స్, బయో టాయ్‌లెట్, చెత్తను తరలించే ట్రాక్టర్లు, సిల్ట్ క్లీనింగ్, దోమల నివారణ, ఎండ్ టు ఎండ్ రోడ్ అన్నీ అక్రమంగా దోచుకుంటున్న వైనం వీటితో పాటు లెక్క పక్కా లేని వందల కోట్ల నామినేటెడ్ కాంట్రాక్ట్ వర్కులు. ఇలా ఏది చూసినా అవినీతి, అక్రమాలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే జాఫర్ సాహెబ్ కెనాల్, వీఆర్ కాలేజీ అక్రమాలను ప్రజల దృష్టికి తీసుకురావడం జరిగింది. నాడు ఒక్కో మొక్కకు రూ.750. నేడు రూ.12 వేలు!: నెల్లూరులో 48 వేల మొక్కలు నాటడడంతో పాటు, వాటికి ట్రీగార్డులు, నీరు పోసే పేరుతో మంత్రి నారాయణ కోట్ల నిధులు దోచుకుంటున్నారు. అలా ఒక్కో మొక్కకు ఏకంగా రూ.12 వేలు ఖర్చు చేస్తున్నారు. అదే గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఒక్కో మొక్కకు చేసిన ఖర్చు కేవలం రూ.750 మాత్రమే. ఇప్పుడు తొలి విడతలో 14,741 మొక్కలకు సంబంధించి తన పార్టీకి చెందిన 25 మంది కాంట్రాక్టర్లకు అనుమతులిచ్చారు. మొదటి విడతలో నాటిన చెట్లకు రూ.8.03 కోట్లు చెల్లించారు. ఒక్కో మొక్క నాటి దానికి ట్రీగార్డు ఏర్పాటు చేసేందుకు పెట్టిన ఖర్చు అక్షరాలా రూ.5,446. ఒక డివిజన్‌లో 1800 మొక్కకు నీళ్లు పోయడం కోసం రూ.1.24 కోట్లతో అంచనాలు రూపొందించారు. ఈ లెక్కన ఒక్కో మొక్కకు నీరు పోసే వ్యయం రూ.6,888. అలా మొత్తం మీద మొక్కను నాటేందుకు రూ.5,500, దానికి నీరు పోయడానికి 7 వేలు. మొత్తం కలిపి రూ.12 వేలకు పైగా ఖర్చు చేస్తున్నారు.

### 12 అడుగుల రోడ్డులో ఇరువైపులా మొక్కలేంటి?:

నాడు వైయస్సార్‌సీపీ హయాంలో నాటిన చెట్లు ఏపుగా పెరిగి ఇప్పుడు నీడనిస్తున్నాయి. ఇప్పుడు మంత్రి నారాయణ నాటిస్తున్న మొక్కలకు రెండు నెలలే ఆకులు,




పూలు ఉంటాయి. ఆక్సిజన్ ఇవ్వని, నీడ లేని ఇలాంటి చెట్ల వల్ల ఏం ప్రయోజనం? సిమెంట్ రోడ్డును కట్ చేసి మొక్కలు నాటుతున్నట్టు టెండర్లలో చెప్పుకుంటూ గ్రావెల్ రోడ్డులో నాటి సిమెంట్ రింగ్‌లు ఏర్పాటు చేశారు. చాలా చోట్ల ఇప్పటివరకు మొక్కలకు ట్రీగార్డులు కూడా ఏర్పాటు చేయలేదు. డబ్బుల కోసం 12 అడుగుల రోడ్డులో రెండు వైపులా మొక్కలు నాటి బిల్లులు కాజేస్తున్నారు. పబ్లిక్ ప్లేస్‌లలో కాకుండా ప్రైవేట్ ప్లేస్‌లో నాటిన మొక్కలకు మెష్ ఏర్పాటు చేసి బిల్లులు పెట్టుకున్నారు. కనీస బాధ్యత లేకుండా కరెంట్ తీగల కింద చెట్లను నాటారు. ఎవరైనా వర్షాకాలం సమీపిస్తున్నప్పుడు మొక్కలు నాటుతారు. కానీ నారాయణ మాత్రం అవి బతికినా చచ్చినా ఫరవాలేదు. బిల్లులు వస్తే చాలు అన్నట్లు మండే ఎండల్లో నాటిస్తున్నాడు. మరోవైపు పన్నుల పేరుతో నగర వాసులను వేధిస్తున్నారు. టేబుల్‌పై కోడి గుడ్లు అమ్ముకుంటున్న చిరు వ్యాపారిని టెంపరరీ ఎన్‌క్రోచ్మెంట్ పేరుతో పెనాల్టీ వేశారు. ఒక దగ్గర నేమ్ బోర్డు ఒక్క అడుగు ముందుకొస్తే పెనాల్టీ వేశారు. ఇంకా పేదలు నివసించే ఏరియాలో నీటి బిల్లు రూ.350 కట్టలేదని పైప్‌లైన్ కట్ చేసి డమ్మీలు పెట్టారని ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్‌రెడ్డి వివరించారు. ఇలాంటి పేదలు, సామాన్యుల దగ్గర అన్యాయంగా వసూలు చేసిన డబ్బులని తన కార్యకర్తలకు దోచి పెడుతున్నారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియాకు వివరించారు.

## నెల్లూరు వైసీపీ సిటీ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**నెల్లూరు జిల్లా-గరుడధాత్రి:**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి బీసీ నేతలతో కలిసి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వెనుకబడిన వర్గాల ప్రజల సామాజిక న్యాయం కోసం పాటుపడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు.





# మత్స్యకారులకు అండగా జగనన్న రాక: మాజీమంత్రి కాకాణి




నెల్లూరు జిల్లా-గరుడధాత్రి:

శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా, కావలి నియోజకవర్గం, జువ్వల దిన్నెకి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నెల 15 తేది రానున్న సందర్భంగా కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, శాసనమండలి సభ్యులు తలశిల రఘురాం, పుట్టా శివశంకర్, మత్స్యకారులు, వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలిసి జువ్వల దిన్నె వద్ద, హెలీపాడ్ స్థలాన్ని, సభా ప్రాంగణాన్ని, ఫిషింగ్ హార్బర్ ను పరిశీలించిన మాజీ మంత్రివర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు"డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి. తొలుత కావలిలోని మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసంలో, ఆయనతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి,నివాళు లర్పించిన కాకాణి. మత్స్యకారుల హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తుంది. జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పూర్తిగా మత్స్యకారులకే కేటాయించాలి. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి హయాంలో మత్స్యకారుల ప్రయోజనాల కోసం ఫిషింగ్ హార్బర్ నిర్మించారు. నెల్లూరు జిల్లా, మత్స్యకారుల చిరకాల స్వప్నమైన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు సరికాదు. గత వైయస్ఆర్ సీపీ హయాంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మత్స్యకారుల విజ్ఞప్తి మేరకు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను అత్యంత ప్రాధాన్యతతో నిర్మించారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారుల ఆశలపై నీళ్లు చల్లుతూ జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బర్‌ను సాగర్ డిఫెన్స్ కు అప్పగించాలని చూస్తున్నారు. హార్బర్‌ను నిషేధిత ప్రాంతంగా ప్రకటించి, పోలీసు పహారా ఏర్పాటు చేస్తున్నారు. భవిష్యత్తులో ప్రైవేట్ సంస్థ కాంపౌండ్ వాల్ నిర్మిస్తే, మత్స్యకారులు ఫిషింగ్ హార్బర్ రోడ్డుపైకి కూడా వచ్చే అవకాశం ఉండదు. అధికారంలో ఉన్నా లేకపోయినా, ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి. మత్స్యకారులకు అన్యాయం జరిగితే సహించేది లేదు. మత్స్యకారుల సంక్షేమానికి జగనన్న కట్టుబడి ఉన్నారు.

**కాకాణి కామెంట్స్:**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, హయాంలో జువ్వలదిన్నె ఫిషింగ్ ?హార్బర్ పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయి, కేవలం 10 శాతం పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్న సమయంలో ఎన్నికలు వచ్చాయి, కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మిగిలిన కొద్దిపాటి పనులను పూర్తి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. ప్రస్తుతం ఉన్న అరకొర వసతులతోనే మత్స్యకారులు ఇబ్బందులు పడుతూ, హార్బర్‌ను వినియోగించుకుంటుంటే దానిని ప్రవేటీ కరణ చేయడం ఆవేదన కలిగిస్తుంది. ఫిషింగ్ ?హార్బర్ పనులను పూర్తి చేయాల్సింది పోయి, ఉన్న తీర ప్రాంతాన్ని సాగర్ డిఫెన్స్ అనే ప్రైవేట్ సంస్థకు అప్పగించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం బాధాకరం. పరిశ్రమలు లేదా డిఫెన్స్ కు అవసరమైన తయారీ విభాగాలు రావడానికి మాకు అభ్యంతరం లేదు. కానీ, మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీస్తూ తీర ప్రాంతాన్ని ప్రైవేట్ పరం చేయడం సరికాదు. ఇప్పటికే రద్దీగా ఉన్న ఈ ప్రాంతంలో స్థలాన్ని కేటాయిస్తే, భవిష్యత్తులో బోట్ల సంఖ్య పెరిగినప్పుడు మత్స్యకారులు ఎక్కడికి వెళ్లాలి? మాకు ?మత్స్యకారుల ప్రయోజనాలే ముఖ్యం, పెండింగ్‌లో ఉన్న 10 శాతం పనులను తక్షణమే పూర్తి చేసి, ఫిషింగ్ హార్బర్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలి. అలా చేస్తేనే ఈ ప్రాంత మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి లభిస్తుంది, కూటమి ప్రభుత్వం ప్రైవేట్ సంస్థల ప్రయోజనాల కంటే మత్స్యకారుల సంక్షేమానికే ప్రాధాన్యత ఇవ్వాలి. జగన్ మోహన్ రెడ్డి హయాంలో మత్స్యకారుల ఆస్తిగా భావించి, అభివృద్ధి చేసిన ఫిషింగ్ హార్బర్‌ను నేడు ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టడం దుర్మార్గం. సాగర్ డిఫెన్స్ అనే ప్రైవేట్ సంస్థ కార్యకలాపాలు ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభం కాకముందే, ఈ ప్రాంతంలో మత్స్యకారులు తిరగకుండా పోలీసులతో ఆంక్షలు విధించడం సరైన పద్ధతి కాదు. ఇది "నిషిద్ధ ప్రాంతం" అంటూ ప్రకటించడం మత్స్యకారులను వంచించడమే. సాగర్ డిఫెన్స్ కార్యకలాపాల కోసం వేరే అనువైన ప్రదేశం ఉంది, పక్కనే ఉన్న సముద్ర తీర ప్రాంతాన్ని విస్తరించి వాడుకోవచ్చు. రేపు పొద్దున్న సాగర్ డిఫెన్స్ సంస్థ కాంపౌండ్ వాల్ నిర్మిస్తే, కనీసం రోడ్డు మీద నడిచే హక్కు కూడా మత్స్యకారులకు ఉండదు, వారిని తమ సొంత ప్రాంతం నుంచే వెలివేసే పరిస్థితి వస్తుంది.

మత్స్యకారులకు అండగా ఉండాల్సిన కూటమి ప్రభుత్వం, వారి నోటికాడ అన్నం తీసి, ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం, ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు ఇది నిదర్శనం. మత్స్యకారులు ?తమ సొంత హార్బర్‌లోకి వెళ్లేందుకు ప్రవేట్ సంస్థ దగ్గర అనుమతి తీసుకుని వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. నారా లోకేష్ శంకుస్థాపన చేసిన రోజు నుంచే హార్బర్ వద్ద ఆంక్షలు మొదలయ్యాయి. సాగర్ డిఫెన్స్ సంస్థకు భూమి కావాలంటే సముద్ర తీరంలో వేరే చోట కేటాయించాలి కానీ, మత్స్యకారుల కోసం నిర్మించిన హార్బర్‌ను లాక్కోవడం దుర్మార్గం. జగన్ పర్యటనతో కూటమి ప్రభుత్వంలో వణుకు మొదలైంది. మత్స్యకారుల సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రాంతాన్ని సందర్శించనున్నారు. జగన్ మెహన్ రెడ్డి వస్తున్నారనే వార్తతో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నుంచి కింది స్థాయి అధికారుల వరకు అందరూ వణుకుతున్నారు. మత్స్యకార సోదరులందరికీ అండగా ఉంటూ, వారి అభివృద్ధి కోసం పాటుపడతామని, వారికి అండగా ఉంటామని తెలియజేయడానికే జగన్మోహన్ రెడ్డి ఇక్కడికి విచ్చేయనున్నారు. మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా స్థానిక మత్స్యకారులు, రైతులు మరియు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో ఇక్కడకి రావడం సంతోషం.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్ల మత్స్యకార సమాజం చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయతలు ఎల్లవేళలా ఇలాగే ఉండాలి. మత్స్యకారుల సంక్షేమం, హక్కుల రక్షణ కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని ఉధృతం చేస్తోంది. సాగర్ డిఫెన్స్ మరియు ప్రైవేటీకరణ అంశాల్లో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా, మత్స్యకారులకు అండగా నిలవాలని పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ నెల 15వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ప్రాంతంలో పర్యటించనున్నారు. మత్స్యకారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకోవడానికి ఒక ఇంటరాక్టివ్ సెషన్ (ముఖాముఖి) ఏర్పాటు చేస్తున్నాం. మత్స్యకారుల పట్ల ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది,మత్స్యకారుల మధ్య గొడవలు పెట్టేలా చేస్తోంది. జగన్ మోహన్ రెడ్డి హయాంలో మత్స్యకారుల కోసం ప్రత్యేకంగా ఫిషింగ్ హార్బర్లు తీసుకువచ్చారు. జగన్ పర్యటన నిమిత్తం ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే రామరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తల్శిల రఘురాం, మరియు పార్టీ నేత పుట్టా శివశంకర్ రెడ్డి లతో కలిసి పర్యవేక్షించాం. ఇప్పటికే హెలిప్యాడ్ అనుమతుల కోసం కలెక్టర్ మరియు ఎస్పీ లకు దరఖాస్తు చేశాం. ప్రభుత్వం తన ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు వై ఎస్ ఆర్ సీపీ పోరాటం కొనసాగుతుంది. "ఇది ఆరంభం మాత్రమే" అవసరమైతే చంద్రబాబు, లోకేష్‌ల, ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడుతాం. జగన్మోహన్ రెడ్డి పర్యటన ద్వారా మత్స్యకారుల్లో భరోసా నింపడంతో పాటు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కడుతాం, మత్స్యకారులకు అండగా నిలుస్తామని మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

**కాకాణి గోవర్ధన్ రెడ్డి**

**నెల్లూరు జిల్లా-గరుడ ధాత్రి:**

భారతదేశ సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల విద్యా ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే 200 వ జయంతి సందర్భంగా, నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంశీ, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత తో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనన నివాళులర్పించిన మాజీ మంత్రి వర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు"డా"కాకాణి గోవర్ధన్ రెడ్డి. విద్య లేకపోతే మతి పోతుంది, మతి లేకపోతే నీతి పోతుంది, నీతి లేకపోతే అభివృద్ధి ఆగిపోతుంది. మహాత్మ జ్యోతిరావు పూలే చెప్పిన గొప్పమాటలు మన అందరికీ ఆదర్శం. మహాత్మ జ్యోతిరావు పూలే, నాటి సమాజంలో నెలకొన్న కుల వివక్షను, అంటరానితనాన్ని రూపుమాపేందుకు తన జీవితాన్ని అంకితం చేశారు.



కేవలం మాటలతో సరిపెట్టకుండా, ఆచరణలో చూపిన మహనీయుడు మహాత్మ మహాత్మ జ్యోతిరావు పూలే. మహిళలకు విద్య అందని ఆ రోజుల్లో, తన భార్య సావిత్రిబాయి పూలేకు స్వయంగా చదువు నేర్పి, ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయు రాలిగా తీర్చిదిద్దిన మహోన్నత నేత. మహాత్మ జ్యోతిరావు పూలే 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. సమాజంలో సమానత్వం కోసం, పీడిత ప్రజల హక్కుల కోసం 1873లో 'సత్యశోధక్ సమాజ్' (సత్య అన్వేషకుల మండలి)ను మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించారు. మహాత్మ జ్యోతిరావు పూలే కేవలం కుల వివక్షపైనే కాకుండా, రైతుల కష్టాలపై, వారిపై జరుగుతున్న దోపిడీపై 'గులాంగిరి', 'రైతు బిడ్డ' వంటి గ్రంథాల ద్వారా ప్రజలను చైతన్య పరిచారు. అట్టడుగు వర్గాలకు ఆత్మగౌరవాన్ని ప్రసాదించిన పూలేను 1888లో ప్రజలు 'మహాత్మా' అని బిరుదుతో సత్కరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సైతం మహాత్మ పూలేను తన గురువుగా భావించడం విశేషం. నేటి విద్యా విధానంలో మార్పులు, మహిళా సాధికారత వెనుక మహాత్ముడు పూలే వేసిన పునాదులు ఎంతో ఉన్నాయి. భారతదేశ సామాజిక ముఖచిత్రాన్ని మార్చిన మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుడి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.

## మహాత్మా పూలే అడుగు జాడల్లో కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**నెల్లూరు జిల్లా-గరుడధాత్రి:**



కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని ఆమె కార్యాలయంలో మహాత్మా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాల ఆర్థిక మరియు రాజకీయ ఎదుగుదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆమె స్పష్టం చేశారు. మహాత్మా పూలే ఆశించిన సామాజిక సమానత్వం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ?మహిళా విద్యే సామాజిక మార్పుకు అసలైన పునాది అని నమ్మిన పూలే దంపతుల కృషి నేటికీ ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. కుల వివక్ష లేని సమాజం కోసం మహాత్మా పూలే సాగించిన పోరాటం దేశ చరిత్రలో చెరిగిపోని ముద్ర వేసిందని ప్రశంసించారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన పూలే స్ఫూర్తితోనే కోవూరు నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఆమె వెల్లడించారు. సమాజంలో అసమానతలను తొలగించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడటమే మహాత్మా పూలే కి సమర్పించే అసలైన నివాళి అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

## స్కిమ్స్ కళాశాలలో జ్యోతీరావ్ పులే జయంతి వేడుకలో... కరస్పాండెంట్ మిద్దెల హరి

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 11 (గరుడ దాత్రీ న్యూస్):**




శ్రీకాళహస్తి నియోజ కవర్గం శ్రీకాళ హస్తి మండలం కాపు గున్నేరి గ్రామ సమీపం లోని శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టి ట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ కళాశాలలో శనివారం 199 వ జ్యోతీరావ్ పులే జయంతి, కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికికళాశాలకరస్పాండెంట్ మిద్దెల హరి , ప్రిన్సిపాల్ డాక్టర్ గీతాదేవి , హెచ్ఓడీలు, బోధన బోధనేతర సిబ్బంది మ అధిక సంఖ్యలో విద్యార్థులుపాల్గొని, కళాశాలలో జ్యోతీరావ్ పులే చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి, పూజా కార్యక్రమం నిర్వహించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిద్దెల హరి మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడటైన జ్యోతీరావ్ పూలే సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషిని. అతను స్థాపించిన బాల్య హత్యా ప్రతిబంధక్ గృహ, సత్యశోధక్ సమాజ్, విద్యార్థులు జ్యోతీరావ్ పులే జీవిత తత్వం, విద్యా తత్వం, సమాజ సేవ దృక్పథాన్ని తెలుసుకొని, స్ఫూర్తిని పొందారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మిద్దెల హరి, ప్రిన్సిపాల్ గీతా దేవి, హెచ్ఓడి లు,వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ పురం మండలంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ఎస్ఆర్ పురం న్యూస్....**




ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎస్ఆర్ పురం మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం నిర్మూలన కు దళితుల అభ్యున్నతికి కృషి చేశారు జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ సిద్దయ్య శెట్టి జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు నాగరాజు గజేంద్ర ధనరాజ్ యేసునాథన్, నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై స్పందించిన జలీల్


**కోట ఏప్రిల్ 11 (గరుడదాత్రి న్యూస్)**



మండల కేంద్రమైన కోట పంచాయతీ శ్యామసుందర పురంలో గత మూడు రోజులకు నీళ్లు రావడం లేదు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలుసుకొని స్పందించిజిల్లటీడీపీడి మైనారిటీల సెల్ ఆధ్యాత్ములు షేక్ జలీల్ నీటి సరఫరా మరమ్మతులు చేయడమైనది. తాగు నీటికి ఇబ్బందులు పడడం గమనించిన జలీల్భాయికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా శ్రీ సిటీలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

**సత్యవేడు ఏప్రిల్ 11 గరుడధాత్రి న్యూస్ :**



తిరుపతి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్ వజ్రప్రహార్లో భాగంగా, శ్రీ సిటీ పరిధిలో విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, శ్రీ సిటీ డి.ఎస్.పి బీవీ శ్రీనివాసులు నాయకత్వంలో, సబ్ ఇన్స్పెక్టర్ ఎం. ప్రియాంక మరియు పోలీసు సిబ్బంది చెంగాంబక్కం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 150 మంది వ్యక్తులు, 10 వాహనాలను తనిఖీ చేశారు. అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు, ప్రజల భద్రతను కట్టుదిట్టం చేశారు. అంతేకాకుండా, డి.ఎస్.పి బీవీ శ్రీనివాసులు స్థానిక ప్రజలకు గంజాయి దుష్ప్రభావాలు, రోడ్డు భద్రత, మహిళలపై నేరాలు, బాల్య వివాహాలు మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘా కొనసాగుతుందని, చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ చర్యల ద్వారా ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే కాకుండా, నేరాల నివారణకు పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు.

## వైసిపి కార్యకర్త ఆదిలక్ష్మి భర్త మృతి చెందడంతో వారి పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు జిల్లా-గరుడధాత్రి:**



నెల్లూరులో జాకీర్ హుస్సేన్ నగర్ 4వ డివిజన్ లో వైసిపి కార్యకర్త ఆదిలక్ష్మి భర్త సుబ్రహ్మణ్యం అనారోగ్యం కారాణంగా మృతి చెందడంతో సుబ్రహ్మణ్యం పార్థివదేహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రశేఖర్ రెడ్డి భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు.

గరుడ ధాత్రి
RNI : APTEL/2021/80255
ఆదివారం 12 ఏప్రిల్ 2026


## మామిడి తోటకు నిప్పు పెట్టిన ఆకతాయిలు

- రూ.7 లక్షలు నష్టం వాటిల్లినట్టు బాధితుడు రక్షణ శాఖలో ఫిర్యాదు
- ఎండలు మండుతున్న తరుణంలో రైతన్నలకు చెప్పుకోలేని కన్నీటి గాథలు
- పాత కక్షలే కారణమంటూ రక్షణ శాఖలో పిర్యాదు.....విజయ భాస్కర్ రెడ్డి



**బైరెడ్డిపల్లి గరుడదాత్రి ఏప్రిల్ 11**
బైరెడ్డిపల్లి మండలంలోని చప్పిడిపల్లి పంచాయితీ, దొంతి రాళ్ళ పల్లి గ్రామ రెవెన్యూ లో సర్వే నెంబర్ 5 లో విజయ భాస్కర్ రెడ్డి అనే రైతన్నది17 ఎకరాల మామిడి తోట కలదు. ఇందులో మూడు ఎకరాలు పై చిలుకు తోటకు శనివారం మధ్యాహ్నం 12.00 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు.యజమాని,చుట్టుపక్కల వాసులు గ్రహించకపోవడంతో పొలంలో ఉన్న డ్రిప్ పరికరాలు, తీగ జాతీకి చెందిన తొడుగులు, పిందె దశలో ఉన్న మామిడి చెట్లు,కాయలు అగ్ని ఆహుతి కావడం జరిగింది.సమాచారం అందుకున్న యజమాని విజయ భాస్కర్ రెడ్డి వెళ్లే లోపు పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. ఈ మేరకు బాధిత రైతు బైరెడ్డిపల్లి పోలీసులకు పిర్యాదు చేసారు. పిర్యాదు అందుకున్న ఎస్ ఐ చందనప్రియ పూర్వ పరాలను పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు.

## శనీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11(గరుడ దాత్రీ న్యూస్):**
శ్రీకాళహస్తి ఆలయంలోని శనీశ్వర స్వామికి శనివారం సందర్భంగా తైలాభిషేకం, విశేష పూజలు, అభిషేకం చేశారు.ముందుగా ఆలయ అర్చకులు శని భగవానుడికి పలు రకాల సుగంధ ద్రవ్యాలు, గోక్షీరంతో అభిషేకించి,దూప దీప నైవేద్యాలు సమర్పించారు.అనంతరం స్వామిని విశేషంగా అలంకరించారు.ఈ పూజ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## నాయుడుపేట అన్న క్యాంటీన్‌లో భోజనం చేసిన ఎమ్మెల్యే విజయశ్రీ

- ఆహారం నాణ్యతగా లేకుంటే సహించేది లేదు!
- పేదవాడ ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ లో నాణ్యమైన భోజనం ఉండాల్సిందే.. అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే సీరియస్!
- క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే పర్యవేక్షణ.. పారిశుధ్యం, నిర్వహణలో అలసత్వంపై విజయశ్రీ ఆగ్రహం!



**నాయుడుపేట, ఏప్రిల్ 11 2026 ( గరుడ ధాత్రి న్యూస్ )**
సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ శనివారం నాయుడుపేటలోని అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందా లేదా అన్న కోణంలో ఆమె స్వయంగా క్యాంటీన్ ప్రాంగణమంతా కలియదిరిగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంటశాలలోని పారిశుధ్యాన్ని, ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. పేదలకు అందించే భోజనం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వడ్డనలో జాప్యం జరిగినా, పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న సామాన్య ప్రజల వద్దకు వెళ్లి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. "ప్రతి పేదవాడికి కడుపునిండా గౌరవప్రదమైన భోజనం అందించడమే మన ప్రభుత్వ ఉద్దేశ్యం" అని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఈ ఆకస్మిక తనిఖీతో అప్పటికప్పుడు అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించే విజయశ్రీ పనితీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**నెల్లూరు జిల్లా- గరుడధాత్రి:**
విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఎన్ఎస్-ఎస్ యూనిట్--3 ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ?అనంతరం ఆయన ప్రసంగిస్తూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్యాభివృద్ధి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. పూలే ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని, యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ?విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.హెచ్. విజయ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ కోసం పూలే చేసిన సేవలు ఎంతో గొప్పవని తెలిపారు. ఆయన చూపిన మార్గం నేటి యువతకు ఆదర్శమని, విద్యార్థులు సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ పూలే ఆశయాలను సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. సమానత్వం, విద్యా హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ఎంతో ప్రేరణాత్మకమన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం మాట్లాడుతూ పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజ సేవలో ముందుండి పనిచేస్తూ పూలే ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా జ్యోతి వెలిగించిన మహాత్మా జ్యోతిబా పూలే

- టిటిడి అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి
- మహిళల గౌరవానికి బాల్యం నుంచే విలువల బోధన అవసరం : జిల్లా అదనపు న్యాయమూర్తి శ్రీమతి జి.అర్చన
- ఘనంగా 199వ జయంతి వేడుకలు నిర్వహించిన టిటిడి





**తిరుపతి, 2026 ఏప్రిల్ 11**
మానవ సమాజాన్ని సంస్కరణల వైపు నడిపించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని టిటిడి అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుపతి మహతి కళాక్షేత్రంలో శనివారం టిటిడి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ పురోగతికి సామాజిక సంస్కరణలు అవసరమని గ్రహించిన జ్యోతిబా పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్య, జ్ఞానం, ఆత్మవిశ్వాసం, స్వయం నియంత్రణ వంటి విలువలను పెంపొందించే దిశగా కృషి చేశారని తెలిపారు. సమాజంలో అసమానతలను తొలగించడానికి విద్యనే ప్రధాన మార్గంగా భావించి, తన సతీమణి నుంచే విద్యా ప్రబోధాన్ని ప్రారంభించారని వివరించారు. ప్రతి కుటుంబంలో విద్యాభివృద్ధి ఉంటే వైరుధ్యాలు తగ్గుతాయని ఆయన చైతన్యం కల్పించారన్నారు. "గులాం గిరి" వంటి రచనల ద్వారా సామాజిక స్వేచ్ఛకు బాటలు వేసిన మహనీయుడని కొనియాడారు. మహిళల్లో విద్యా చైతన్యం పెంపొందించడంలో ఆయన కృషి విశేషమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన అదనపు జిల్లా జడ్జి శ్రీమతి జి. అర్చన మాట్లాడుతూ, విద్యా జ్యోతి వెలిగించిన మహనీయుడు జ్యోతిబా పూలే అని పేర్కొన్నారు. నేటి పరిస్థితుల్లో మహిళల పట్ల గౌరవ భావం పెంపొందించడానికి బాల్యం నుంచే సరైన విలువలను బోధించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఏపీ సచివాలయ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు శ్రీ కె.వి. కృష్ణయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వివక్షను తొలగించడానికి విద్యే ప్రధాన మార్గమని, ప్రతి కుటుంబంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు మహతి కళాక్షేత్రంలో శ్రీవారి చిత్రపటానికి పూజలు నిర్వహించి, అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. టిటిడి ఉద్యోగులు జ్యోతిబా పూలే జీవిత చరిత్రను నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా 60 మంది ఉద్యోగులను మహాత్మా జ్యోతిబా పూలే అవార్డులతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా, క్విజ్, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో (సంక్షేమం) శ్రీ ఏ. ఆనందరాజు, డా. ఎన్. భీమన్న, మెడికల్ ఆఫీసర్ శ్రీమతి కుసుమ కుమారి తదితరులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లుకు జగనన్న మద్దతు: కాకాణి పూజిత

- నెల్లూరు జిల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత.
- మహిళల పక్షపాతి జగనన్న
- జగనన్న మహిళా బిల్లుకు మద్దతు తెలపడం గర్వకారణం




**నెల్లూరు జిల్లా-గరుడ ధాత్రి:**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో మహిళలకు జరిగిన మేలు, మహిళల సాధికారత కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలపై మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళల సంక్షేమం కోసం అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేశారు. జగనన్న ఎప్పటికీ మహిళల గుండెల్లో నిలిచిపోతారు. పార్లమెంటులో మహిళా బిల్లుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలపడంపై మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలనే జగనన్న ఆకాంక్షకు ఇది నిదర్శనం. జగనన్న తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో గర్వకారణం. ?మహిళా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసింది. పదవుల కేటాయింపులోనూ, సంక్షేమ పథకాల అమలులోనూ మహిళలకే ప్రాధాన్యత ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మహిళలకు రక్షణ పూర్తిగా కరువైంది. చంద్రబాబు న్యాయం చేస్తాడని రెండేళ్లుగా ఎదురుచూస్తున్న ప్రజలకు ప్రతిసారీ నిరాశే ఎదురవుతోంది. జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అరాచకాలు మరువకముందే మరో జనసేన జెడ్పీటీసీ వేధింపులు వెలుగుచూశాయి. కూటమి ప్రజా ప్రతినిధులే మహిళలను వేధిస్తున్న ఘటనలు నిత్యం వెలుగుచూస్తున్నాయి. వైయస్సార్ కడప జిల్లా ఖాజీపేట మండలంలో రామ కీర్తన అనే ఇంటర్ విద్యార్థినిని ప్రేమోన్మాది అత్యంత కిరాతకంగా నరికి చంపేశాడు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని బాలిక తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసినా ఫలితం లేదు. పైగా బాధిత కుటుంబ సభ్యులపై లాఠీఛార్జీ చేయడం దుర్మార్గం. షర్మిల నోట చంద్రబాబు పలుకులు: అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో జరుగుతున్న అవినీతిని వ్యతిరేకిస్తూ వైయస్ జగన్ ప్లాన్ - బిగా మావిగన్ ప్రతిపాదన తీసుకొచ్చారు. దానిపై ప్రజల్లో చర్చ జరిగి మంచి స్పందన రావడంతో చంద్రబాబు తట్టుకోలేక డైవర్షన్ పాలిటిక్స్ కి తెరలేపారు. అందులో భాగంగానే ఏబీఎన్ రాధాకృష్ణతో చెత్త పలుకులు పలికించారు. వైయస్సార్సీపీ కుటుంబ సభ్యుల మహిళల పట్ల దిగజారుడు వ్యాఖ్యలు చేశాడు. అధికారం చేతిలో ఉంది కదా అని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. తప్పుడు వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ రాధాకృష్ణ మీద కేసు పెట్టకుండా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన వైయస్సార్సీపీ నాయకుల మీద కేసులు పెట్టారు. చివరికి మహిళా హోంమంత్రి అనిత కూడా ఖండించకుండా నోటికొచ్చినట్టు మాట్లాడటం దుర్మార్గం. ఇవన్నీ చూస్తుంటే ఆడవాళ్లంటేనే కూటమి ప్రభుత్వానికి చిన్నచూపు ఉందనేది స్పష్టంగా అర్థమవుతుంది. మహిళగా ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఖండించకపోగా షర్మిల మావిగన్ ని హేళన చేయడం హేయం. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉంటూ కూటమి పలుకులను పలుకుతున్నారని రాష్ట్ర ప్రజలే అంటున్నారు. తన వ్యక్తిగత స్వార్థం కోసం వైయస్ జగన్ వ్యక్తిత్వాన్ని హననం చేసే కుట్రలను చేస్తున్న చంద్రబాబుకి వంతపాడటం సిగ్గుచేటు. అమరావతి అవినీతి గురించి ప్రజల్లో చర్చ జరగకుండా షర్మిల డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఎవరెన్ని మాట్లాడినా వైయస్ జగన్ కి ఉన్న విశ్వసనీయతను దెబ్బతీయలేరు. అన్నగా వైయస్ జగన్ అండగా ఉన్నారనే ధీమా, నమ్మకం రాష్ట్ర మహిళల్లో ఉందని కాకాణి పూజిత స్పష్టం చేశారు.

## మారుమూల గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ అభినందనీయం

- సిద్ధపనూరులో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.
- ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.
- భారీగా తరలివచ్చిన గ్రామస్తులు.
- టిడిపి జెండాలు చేతపట్టుకుని జేజేలు పలికిన జనం.




**కుప్పం,ఏప్రిల్ 11 (గరుడ ధాత్రి న్యూస్):**
మారుమూల గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విప్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సలహా మండలి పొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. శనివారం కుప్పం రూరల్ మండలం సిద్ధపనూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని టిడిపి నాయకులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, పి ఎస్ మునిరత్నం లు ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి సాంబశివం, రూరల్ పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ లు ప్రసంగించారు. టిడిపి నాయకులు యూనిట్ కో ఇన్చార్జ్ కార్తీక్, నాయకులు రెస్కో చైర్మన్ ప్రతాప్, స్టేట్ డైరెక్టర్ శరవణ, తిరుమగల్, భారతి, మహేంద్ర, చెక్కునత్తం మణి, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామస్తులు నాయకులు, పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామస్తులు టిడిపి జెండాలను పెద్ద ఎత్తున చేత పట్టుకుని చంద్రబాబుకు జేజేలు పలుకుతూ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో కార్యక్రమాలు జరిగాయి. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు.

## ప్రభుత్వ సబ్సిడీ ద్వారా మామిడి కవర్స్ పంపిణి

- ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షుడు మోహన్ మురళి



**వెదురుకుప్పం: గరుడ దాద్రి న్యూస్ ఏప్రిల్ 11**
వెదురుకుప్పం మండలం వెదురుకుప్పం రైతు భరోసా కేంద్రంలో హార్టికల్చర్ అధికారి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో మామిడి కాయల కవర్స్ ను ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షులు మోహన్ మురళి ఈ కార్యక్రమంలో మోహన్ మురళి మాట్లాడుతూ కవర్ రెండు రూపాయలు ప్రభుత్వం ఒక రూపాయి అందిస్తుందని అని తెలిపారు రైతుల ఒక రూపాయి చెల్లించి కవర్లను పొందవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి చెంగల్రాయిరెడ్డి, నియోజకవర్గ టిఎన్టిసి అధ్యక్షులు బాబు నాయుడు, క్లస్టర్ త్రీ కన్వీనర్ చంద్రబాబు రెడ్డి క్లస్టర్ ఫోర్ కన్వీనర్ రమణ రెడ్డి,కన్వీనర్ లు రాజశేఖర్ వర్మ,భాస్కర్ రెడ్డి, తిరుమలరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటాద్రి నాయుడు,అనిల్,ఏఎంసి డైరెక్టర్ బాలాజీ రెడ్డి,ఏఎంసి రెడ్డి మాధవనాయుడు, శ్రీరాములునాయుడు, నాగరాజురెడ్డి,ఏఎంసి రెడ్డి,రైతు సేవ కేంద్రం సిబ్బంది పి కావ్య, ఎస్ పవిత్ర, ధనలక్ష్మి, కే నరేష్, బేలప్ప, కే జాహ్నవి,రజిత, రైతులు పాల్గొన్నారు.

గరుడ ధాత్రి

ఆదివారం 12 ఏప్రిల్ 2026

# సూళ్లూరుపేట కోళ్లమిట్టలో కట్టెల దొడ్డెలో భారీ అగ్నిప్రమాదం

- కట్టెల దొడ్డెలపై స్థానికుల ఆగ్రహం
- అదృష్ట శాత్తూ ప్రాణాపాయం జరగలేదు
- భారీగా ఆస్తి నష్టం

**సూళ్లూరుపేట, ఏప్రిల్ 11 2026 శనివారం (గరుడ దాత్రి న్యూస్)**

సూళ్లూరుపేట పట్టణంలోని కోళ్లమిట్ట బ్రిడ్జి సమీపంలో ఉన్న కట్టెల దొడ్డెలో శనివారం సంభవించిన భారీ అగ్నిప్రమాదం తీవ్ర కలకలం రేపింది. ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో సమీపంలోని నివాస గృహాలకు ముప్పు ఏర్పడిందనే ఆందోళనతో స్థానికులు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం, దొడ్డిలో నిల్వ ఉంచిన కట్టెలకు అకస్మాత్తుగా మంటలు అంటుకుని తక్కువ సమయంలోనే భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి. గాలివేగం కారణంగా మంటలు మరింత విస్తరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.



సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే కట్టెల దొడ్డి పూర్తిగా దగ్ధమై బూడిదగా మారింది. ఈ ఘటనలో ఆస్తినష్టం భారీగా జరిగినట్లు అంచనా వేస్తున్నారు. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగలేదు. ఈ ఘటన నేపథ్యంలో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసాంద్రత అధికంగా ఉన్న పట్టణ పరిధిలో ఇలాంటి కట్టెల దొడ్డెలను నిర్వహించడం ప్రమాదకరమని, ఎప్పుడైనా పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చని వారు పేర్కొన్నారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ, అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. బాణాసంచా గోదాముల్లో జరిగే అగ్నిప్రమాదాల మాదిరిగానే ఇలాంటి కట్టెల దొడ్డెలు కూడా ప్రమాదకరమని, వెంటనే వీటిని పట్టణ పరిధి వెలుపలికి తరలించాలని, భద్రతా ప్రమాణాలు కఠినంగా అమలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

# శాప విమోచకుడు సంగమేశ్వరుడు

- పరశురాముడుకి శాపవిమోచన ప్రదేశం ఇదే.
- చిత్రమైన పరశురాముడు చరిత్ర.
- 14తేది శ్రీ కామాక్షి తాయి సమేత సంఘ మేశ్వరస్వామి కళ్యాణం.

**మనుబోలు. 11.4.2026(గరుడ దాత్రి )**

శ్రీ కామాక్షి తాయి సమేత సంఘుమేశ్వర స్వామిఉత్సవాలు మనుబోలు లోప్రారంభం మయాయి. ఇక్కడ శ్రీ కామాక్షి తాయి సమేత సంఘుమేశ్వర స్వామిని పరిచయం చేసిన వ్యక్తిఎవరు. ఎందుకు ఇక్కడికి వచ్చాడు. అనేవిషయాలు తెలుసు కోవాలంటే ముందు పరశు రాముడుగురించి ఆయన చరిత్రతెలుసు కోవాలి. దశావతారాలలో ఆరో అవతారం పరశురామ అవతారం. పరశురాముడి అవతారం చాలా విచిత్రంగా ఆసక్తిగా ఉంటుంది. పొరపాటున వచ్చిన పరశురామ అవతార పురాణం అందరూ తెలుసుకోవాల్సి ఉంది. దశావతారాలలో 6,వ అవతారమైన త్రేత యుగంలో క్షత్రియులు మదమనచడానికి పరశురాముడు గండ్ర గొడ్డలితో 21సార్లు క్షత్రియులపై దండెక్కుతాడు. పరశు అంటే గొడ్డలి. పరశురాముడికి మరో పేరు భార్గవ్ రాముడుఅని కూడా పిలుస్తారు.. పరశురాముడు చరిత్ర గురించి పురాణ గాధ చాలా విభిన్నంగా ఆసక్తిగా ఉంటుంది. గాది అనే మహారాజు కన్య గుప్తా రాజ్యాన్ని పరి పాలిస్తూ ఉంటాడు. ఆయనకు ఒకే ఒక్క కుమార్తె ఉంటుంది ఆమె పేరు సత్యవతి సుగుణాల రాశి. ఆమె వివాహం చేసుకోవడానికి అనేకమంది రాజులు ప్రయత్నించారు. ఈ ప్రయత్నంలో భృగువు మహర్షి కుమారుడు రుచికుడు. బ్రాహ్మణుడు. ఆమెను పెళ్లాడాలని నేరుగా గాది మహారాజు వద్దకు వెళ్లి సత్యవతి నాకు ఇచ్చి పెళ్లి చేయమని అడుగుతాడు. అందుకుగాది మహారాజు మేము క్షత్రియులము మీరు బ్రాహ్మణులు అని చెప్పి ఒక షరతు పెడతాడు. మా వంశంలో ఒక ఆచారం ఉంది. కన్యాశుల్కం కింద చంద్రకాంతి వెలుగుతో ఉండే తెల్లని ఒక చెవి నల్లగా ఉండే. వేయి గుర్రాలను కట్నం కింద ఇస్తే సత్యవతి ఇచ్చి పెళ్లి చేస్తానని గాది మహారాజుషరతులు పెడతాడు. అందుకు రుచీకుడు అంగీకరించి గంగా నది ఒడ్డున వరుణుడు కి ఘోర తపస్సు చేసి వెయ్యి తెల్లని ఒక చెవి నల్లగా ఉండే గుర్రాలనుపొంది తెచ్చి గాది మహారాజుకు ఇస్తాడు. మాట ప్రకారం గాది మహారాజు రుచీకుడికి సత్యవతిని ఇచ్చి వివాహం చేస్తాడు. పెళ్లి అనంతరం ఒకసారి ఆశ్రమానికిబృగువు మహర్షి వస్తాడు. అప్పుడు కోడలు సత్యవతి మామయ్య బృగువు తో ఒక కోరిక కోరుతుంది. మా వంశంలో మా తండ్రికి కొడుకు లేరు నాకు బిడ్డలు లేరు కావున నాకు మంచి తపస్సంపన్నుడైన. జ్ఞాని కుమారుడు కావాలని మా తండ్రికి మంచి మహారాజు. వీరుడు లాంటి కుమారుడు కావాలని ఈ రెండు కోరికలు తీర్చమని మామయ్య బృగువును సత్యవతి కోరిక కోరుతుంది.. ఆమె కోరికను విని మామయ్య బృగువు రెండు పాత్రలో సిద్ధం చేసిరెండు పాత్రలుఆవిష్కన్నము ఇస్తాడు. ఈ పాత్రలోది నువ్వు తిను ఆ పాత్రలోది మీ అమ్మను తినమని చెప్తాడు. అన్నం తిన్న అనంతరం నువ్వు రావి చెట్టుని ఆమె జమ్మి చెట్టుని కౌగిలించుకుంటే మీ కోరికలు సిద్ధిస్తాయని చెప్పి వెళ్ళిపోతాడు. అనంతరం ఆశ్రమానికి వచ్చిన తన అమ్మకు సంతోషంలో తాను తినాల్సిన పాత్ర అమ్మకు అమ్మ తినాలసిన పాత్రలోది తాను తింటుంది. కొంతకాలానికి ఇద్దరు గర్భవతులు అవుతారు. గర్భం లో పిండాలు పెరుగుతుంటాయి ఒకసారి మామ బృగువు ఆశ్రమానికి వస్తాడు. అప్పుడు సత్యవతి మామవద్ద తమ కడుపులోఉన్న బిడ్డలు గురించి సందేహం వ్యక్తం చేస్తుంది. ఆయన దివ్య దృష్టితో చూసి పాత్రలు మారిపోయాయని ఇక్కడ అక్కడ వేరువేరు పిండాల్లో బిడ్డలు పెరుగుతున్నారని గ్రహిస్తాడు. వీటిని మార్చమని సత్యవతి ప్రాధేయపడుతుంది. కానీ అది వీలు కాదని నీకు పుట్టాల్సిన కుమారుడు మహారాజుగా మీ తల్లికి పుట్టాల్సిన కుమారుడు తపోసంపన్నుడిగా పుడతారని. అయితే నీకు పుట్టిన కొడుకు కొడుకు మహా వీరుడు. బ్రాహ్మణ అంశంలో అతి పరాక్రమంతుడు జన్మిస్తాడని వర మిస్తాడు. ఇలా పుట్టిన వారిలో సత్యవతికి పుట్టిన కొడుకు జమదగ్ని మహారాజు. సత్యవతి తల్లి గారికి పుట్టిన కొడుకు కౌసికుడు అంటే విశ్వామిత్రుడు జన్మిస్తాడు. ఇలా జమదగ్ని రేణుక దేవికి ఐదు మంది సంతానం మొదటివాడు రుణాన్మంతుడు.



సుసేనుడు. వసువు. విశ్వ వసువు. ఐదవ కుమారుడే పరశురాముడు. బృగువు వరంతో జమదగ్ని కి జన్మించిన వాడే పరశురాముడు.

ఆశ్రమంలో ఉన్న జమదగ్ని మహారాజు భార్య రేణుక దేవిరోజు నదికి వెళ్లి నీళ్లు తెచ్చి భర్తకు పూజచేసేది. ఒక రోజు సరోవరం వెళ్లి పాత్రలో నీళ్లు కు వెళ్ళుతుంది అక్కడ నదికి వెళ్ళిన రేణుకా దేవికి అందమైన గంధర్వుడు చిత్రవర్యుడు చెలి కత్తేలతో జల క్రీడలాడటం చూస్తూ కొంత సేపుఎంత బాగున్నాడో తమకంతో అక్కడే ఉంటుంది. ఆలస్యంగా ఆశ్రమముకు వచ్చిన రేణుకా దేవి శీలాన్ని జమ దగ్ని శంకిస్తాడు.. నువ్వు మానశిక వ్యభిచారం చేసావు భార్య స్థానం కుదరదు అంటూ ఆవేశం. అగ్రహంతోజమ దగ్ని ఊగి పోతాడు. మొదటి. రెండవ మూడవ నాలుగవ కుమారులను మీ తల్లిని నరకమని ఆదేశిస్తాడు. ఆ నలుగురు కుమారులు అందుకు అంగీకరించారు. ఐదవ కుమారుడైన పరుశు రాముడుకు అలాగే జమ దగ్ని ఆదేశిస్తాడు. తండ్రి మాట జవదాటని పరుశురాముడు గండ్రగొడ్డలి తో ఒక్క వేటున తన తల్లి రేణుకా దేవి తలశిరచ్ఛేదనం చేస్తాడు. తండ్రి మాట జవదాటని కొడుకుగా పరుశురాముడు భక్తికి మెచ్చిన జమదగ్ని ఏం వరం కావాలో కోరుకోమంటాడు. వెంటనే పరశురాముడు తన తల్లి రేణుక దేవిని బతికించమని తండ్రి జమదగ్ని కోరుకుంటాడు. తనకున్న తపొ శక్తితో జమదగ్ని రేణుకా దేవినేని బతికిస్తాడు. అయితే ఆసురవాణి ప్రత్యక్షమై పతివ్రత అయిన తల్లి రేణుక దేవిని గండ్రగొడ్డలి తో నరికి శాపానికి గురయ్యావు. ఈ శాపం నిన్ను ఊరికే విడిచిపెట్టదు. అంటూ పరశురామున్ని ఆసరవాణి శపిస్తుంది. వెంటనే పరుశురాముడు పశ్చాత్తాప పడి క్షమించమని ప్రాధేయపడి తన శాప విమోచన కొరకు ప్రార్థిస్తాడు. మూడు నదులు కలిసే చోట త్రివేణి సంగమంలో ఏడు చోట్ల అష్ట లింగాన్ని ప్రతిష్టిస్తే తల్లిని చంపిన తల్లి హత్యామహా పాతకం నుండి బయట పడతావని శాపం విమోచనకు ఇదే పరిష్కారం అని చెబుతుంది. ఈ ప్రయత్నంలోనే పరశురాముడు ఏడు ప్రాంతాలలో మూడు నదులు కలిసే త్రివేణి సంగమం లో శివలింగాలను ప్రతిష్టించి శాపవిమోచన పొందుతాడని పురాణాలు ఇతిహాసాలు ఘోషిస్తున్నాయి. ఈ శాపం విమోచన కొరకే పరశురాముడు భారతదేశంలో ఏడు చోట్ల త్రివేణి సంగమాలు ఉన్న ప్రదేశాలలో శివలింగాలను ప్రతిష్టించాడని పురాణ గాధ ప్రాచర్యంలో ఉంది. పరశురాముడు సప్త చిరంజీవులలో ఒకడు. పరశురాముడు భీష్ముడు. ద్రోణుడు లకు విలువిద్య నేర్పిన గురువు. పరశురాముడు యొక్క చరిత్ర పురాణాల ఇతిహాసాలలో ప్రత్యేకమైనది



పరశురాముడు శాప విమోచన కొరకు నెల్లూరు జిల్లాలోని గూడలి సంఘం దువ్వూరు సంఘం మనుబోలు లోని కండలేరు కట్టిన సంఘం వద్ద పరశు రాముడు శివలింగాలు ప్రతిష్టించాడు. కండలేరు మాలేరు పీలేరు కలిసే నదులను ఈ ప్రాంతంలో గుర్తించిన పరుశురాముడు క్రీ.పూ. 2026 సంవత్సరాలు క్రితం ఇక్కడ అష్ట. లింగా లను ప్రతిష్టించి మనుబోలు భారతదేశ చిత్రపటంలో నిలిపాడు. ఎమ్మెల్లె సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాకాని గోవర్ధన్ రెడ్డి వల్ల మనుబోలుకు పేరు వస్తే 2026 సంవత్సరాల క్రితమే పరశురాముడు ఇక్కడ అష్ట లింగాన్ని ప్రతిష్టించి శాపం విమోచన చేసి భారత దేశం లోని మనుబోలు కివేల సంవత్సరాల క్రితంగుర్తింపు తెచ్చాడని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఏట ఏప్రిల్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మనుబోలులో నిర్వహిస్తారు. ఈనెల 14వ తేదీ. మంగళవారం. మేషసంక్రమణ లగ్నం మందు కండలేరు గట్టున పరశురాముడుచే ప్రతిష్టించిన సంగమేశ్వర దేవాలయం వద్ద శివపార్వతుల కళ్యాణం జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నంది సేవ రావణసేవ. తేరును మనుబోలు గ్రామంలోని బ్రహ్మేశ్వరాలయం నుండి నాలుగు కిలోమీటర్ల దూరంలోని కండలేరు గట్టుకు భుజాలపైన తేరు మోసుకెళ్ళడంస్వామి వారి కళ్యాణం అనంతరం తేరును. మోసుకు రావడం ఉత్సవాల ప్రత్యేకం. ఇక్కడ అనువంశిక పూజారులు సంగమేశ్వర స్వామి దేవాలయం పూజారులు కార్యక్రమాలు వేల సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం పణ్ణీంద్ర శర్మ సాయికుమార్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ కామాక్షితాయి సమేత సంగమేశ్వర స్వామి ఉత్సవాలుకు పూజారులుగా వ్యవహరిస్తున్నారు.

# గల్లి నుంచి వచ్చాను. నాకు అన్నీ తెలుసు..

- ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్
- సాంఘిక విప్లవ మూర్తి జ్యోతి రావు పూలే 199వ జయంతి లో గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ నివాళులు.
- బి. యస్. పి. నేత నోసిన భాస్కర్గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం.

**మనుబోలు. 11.4.2026(గరుడ దాత్రి )**



నేను గల్లి నుంచి వచ్చా నాకు అన్ని తెలుసు పేదల కోసం రాజీలేని పోరాటం చేస్తానని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాసిం సునీల్ కుమార్ నొక్కి ఒక్కానించారు. గూడూరు టౌన్ లోని సబ్ కలెక్టర్ ఆఫీస్ రోడ్డులోసాంఘిక విప్లవ మూర్తి జ్యోతిరావు పూలే199వ జయంతి కార్యక్రమంలోశనివారం ఉదయం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ జ్యోతిరావు పూలే. సావిత్రిబాయి పూలే వివేకనంద విగ్రహాలు పెట్టిన మాజీ ఎమ్మెల్యే వరప్రసాద్ ని అభినందించారు మంచి పనులు చేసేవాళ్లను గుర్తుపెట్టుకోవాలని సలహా ఇచ్చారు 1887లో ఏప్రిల్ 17 11వ తేదీ పుట్టిన మహానుభావుడు జ్యోతిరావు పూలే లేకపోతే ఎస్సీ ఎస్టీ బీసీలకు విలువ ఉండేది కాదని చెప్పారు అణగారిన వర్గాలకు మహానుభావుడని కొనియాడారు . అలాగే కొందరి పైన ఎమ్మెల్యే సునీల్ ఆవేశంతో మాట్లాడారు. ఎవరు అసైన్మెంట్ భూములు ఎవరు సిలికా భూములు కబ్జా చేశారో వాళ్లు గురించి మాట్లాడడం అని హితవు చెప్పారు. నేను ఆకాశం నుంచి రాలేదని అట్టడుగు స్థాయి నుంచి రాజకీయ నాయకుడిగా వచ్చి పేదల పక్షాన రాజీలేని పోరాటం చేస్తున్నారని తెలిపారు. అందరు భోగాతాలు తనకు తెలుసునని మీరు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని అని విమర్శించారు కొందరు చీడపురుగుల్లాగా ఉన్నారని ఎమ్మెల్యే సునీల్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. ముందుగా గూడూరు నియోజకవర్గ

బి. ఎస్. పి నాయకులునోసిన భాస్కర్ గౌడ్ ఆహ్వానం పేరుకు సునీల్ కుమార్ నేరుగా సావిత్రిబాయి పూలే. జ్యోతి రావు జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. జ్యోతిరావు పూలే విగ్రహాలకు లాయర్ పార్వతయ్య బిఎస్పి నాయకులు జయరామయ్య ఎస్. సి. ఎస్. టి. మానిటరింగ్కమటీ సభ్యులు వై. పెంచలయ్య. గౌర్రి పాటి వెంకటేశ్వర్లు. సి. హెచ్. మీరయ్య ఎంఆర్పిఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. రత్నం..

పి. రమణయ్య. పవన్. వై. శ్రీనివాసులు. యు. ఎస్. ఎఫ్. స్టేట్ ప్రెసిడెంట్ ఉద్దాల మణికుమార్. యం. గోపాల్. తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**నెల్లూరు జిల్లా- గరుడధాత్రి:**





విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం ప్రాంగణంలోని ఎన్ఎస్ఎస్ యూనిట్--3 ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ?అనంతరం ఆయన ప్రసంగిస్తూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్యాభివృద్ధి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. పూలే ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని, యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ?విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి. హెచ్. విజయ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ కోసం పూలే చేసిన సేవలు ఎంతో గొప్పవని తెలిపారు. ఆయన చూపిన మార్గం నేటి యువతకు ఆదర్శమని, విద్యార్థులు సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ పూలే ఆశయాలను సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. సమానత్వం, విద్యా హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ఎంతో ప్రేరణాత్మకమన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం మాట్లాడుతూ పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజ సేవలో ముందుండి పనిచేస్తూ పూలే ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా కర్డన్ డ సెర్చ్ ఆపరేషన్.

- నేరస్థులకు గట్టి హెచ్చరిక -- చట్టవ్యతిరేక కార్యకలాపాలపై జీరో టాలరెన్స్.
- పుల్లంపేట మండలం, శ్రీరాములపేట గ్రామంలో విస్తృత తనిఖీలు.
- గంజాయి విక్రయాలపై ప్రత్యేక దృష్టి అనుమానితుల పరిశీలన.
- సరైన పత్రాలు లేని 11 ద్విచక్ర వాహనాల స్వాధీనం.
- అనుమానితులపై పోలీసు బలగాల సమిష్టి చర్యలతో ప్రాంతం అంతా గాలింపు.


**తిరుపతి/గరుడ ధాత్రి/ ఏప్రిల్ 11**



తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు, "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కోడూరు రూరల్ సర్కిల్ పరిధిలో విస్తృత స్థాయిలో కర్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కోడూరు సీఐ ఆధ్వర్యంలో పుల్లంపేట, ఒబులవారిపల్లి, చిట్వేల్, పెనగలూరు, కోడూరు యూపీఎస్ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు. క్రైమ్ నివారణ చర్య లో భాగంగా వివిధ అంశాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గంజాయి మరియు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు. రోడ్డు భద్రత నియమాలు. డయల్ 112 సేవల వినియోగం. శక్తి యాప్ ఉపయోగం ద్వారా మహిళల భద్రత. ఆస్తి నేరాలు మరియు సైబర్ ఫ్రాడ్ లాంటి అంశాలపై సమావేశం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై తిరుపతి జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, ఎటువంటి నేరాలకు పాల్పడినా క్షమించబోమని, ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని హెచ్చరించారు. ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## సమస్యల పరిష్కారానికి మీ ఊరికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం

**పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**



**వీకోట గరుడదాత్రి న్యూస్ ఏప్రిల్ 11**

క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మీ ఊరికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బోయ చిన్నగనపల్లి, చింతమాకలపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు. కుదవగడ్డ, గొల్లపల్లి గ్రామాలలో 9 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు, విల్లుపురం హైవే నుంచి శుద్ధల కుప్పం - ఎస్ బండపల్లి వయా గొల్లపల్లి వరకు1.30 కోట్ల రూపాయలతో నేర్పించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు పసలమంద, కాంచి మిట్టపల్లి, గ్రామాలలో ఇంటింటా పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి అంగన్వాడి కేంద్రం తో పాటు పాఠశాల భవనాలను ఆయన పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం పథకం పై విద్యార్థులను భోజనం ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పించే ధ్యేయంగా కృషి చేస్తుందని, రోడ్లు బాగుంటే అభివృద్ధి బాగా జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. పలువురు వ్యక్తిగత సమస్యలతో పాటు మౌలిక వసతు ల కల్పనపై వినతి పత్రాలు ఇవ్వగా అప్పటికప్పుడు అధికారులతో చర్చించి పరిష్కరించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం ప్రభుత్వం చుట్టిందని త్వరలోనే మీ ముందుకు ఫలాలు అందుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు నాయుడు, రాష్ట్ర వీర హౌస్ డైరెక్టర్ ఏఎమ్ రంగనాథ్, ఆర్ వి బాలాజీ, సోమశేఖర్, ఈశ్వర్ గౌడ్, ధీరజ్, శబరీష్, సురేంద్ర, నారాయణస్వామి, హరినాథ్ రెడ్డి, పాల వెంకటరామప్ప, ఎల్ఐసి రాము, భక్తవత్సలం, సుబ్రహ్మణ్యం, విజయ్, పొట్టు భాస్కర్, సోము శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు ఘన సన్మానం.



**శ్రీకాళహస్తి ఏప్రిల్ 11 (గరుడ దాత్రీ న్యూస్):**

కిసాన్ కాంగ్రెస్ పార్టీ 90 సంవత్సరాలు పూర్తి చేసుకుని సందర్భంగా 91 సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తెయ్య నాయుడుతో కలిసి తిరుపతి జిల్లా కిసాన్ అధ్యక్షుడు కే. జనార్దన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి 9మంది రైతులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ఎస్. బత్తెయ్య నాయుడు కే .జనార్దన్ రెడ్డి, కూలి .రవికుమార్, ఎం. వెంకట ముని, ఎం. వడివేలు మొదలియార్, ఇర్ల .గోపి, శెట్టిపల్లి .శివ, ఎస్ .నాగూర్ అయ్యా, బి .సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'సానుకూల నిర్ణయాలు తీసుకుంటాం సంయమనం పాటించండి'

**స్విమ్స్ కార్మికులకు డైరెక్టర్ ఆర్ వి కుమార్ విజ్ఞప్తి**

**తిరుపతి/గరుడ ధాత్రి/ఏప్రిల్ 11**



టీటీడీ యాజమాన్యంతో తాము జరుపుతున్న చర్చలు త్వరలో ఫలవంతమవుతాయని అప్పటివరకు సంయమనంతో వేచి ఉండాలని, స్విమ్స్ యాజమాన్యానికి సహకరించాలని స్విమ్స్ డైరెక్టర్ ఆర్వి కుమార్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. శనివారం నాటి ఉదయం కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరం వద్దకి డైరెక్టర్ విచ్చేసి కార్మికులతో సంభాషించారు. స్విమ్స్ కార్మికులు చేపట్టిన ఉద్యమం పట్ల టిటిడిఈఓ సానుకూలంగా ఉన్నారని, సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారని ఇవన్నీ కొద్ది రోజుల్లోనే కొలిక్కి చేరుకుంటాయని కార్మికులకు తీపి కబురు అందుతుందని స్విమ్స్ డైరెక్టర్ ప్రకటించారు. శనివారం నాటికి కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు 44వ రోజుకు చేరుకున్నాయి 43వ రోజున ఉద్యమం తీవ్రత పెరగటంతో కొన్ని సేవలకు అంతరాయం కలిగింది. శుక్రవారం నాడు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ జవహర్ సమక్షంలో టీటీడీ ఉన్నతాధికారులు స్వీమ్స్ యాజమాన్యం సంయుక్తంగా సమస్య పరిష్కారానికి హామీనిచ్చాయి. శుక్రవారం నాడు జరిగిన చర్చల వివరాలను శనివారం నాటి ఉదయం స్విమ్స్ డైరెక్టర్ ఆర్ వి కుమార్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎర్రమరెడ్డి తదితరులు శిబిరం వద్దకు వచ్చి వెల్లడించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు సమస్య పరిష్కారానికి వేగంగా తోడ్పడాలని అప్పటివరకు రిలే నిరాహార దీక్షలు శాంతియుతంగా కొనసాగుతాయని అధికారులకు వెల్లడించారు. విధులకు ఆటంకం కలిగించని పద్ధతుల్లో ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిఐటియు నగర ఉపాధ్యక్షులు కే వేణుగోపాల్ ప్రిన్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి రవి, అధ్యక్షులు వి సూరి, కోశాధికారి మారి ముత్తు, గోపి, జనార్ధన్, పి వెంకటేష్, మునేంద్ర, బి వెంకటేష్, జయమ్మ, రాజా,పలువురు పాల్గొన్నారు.

## చీర కట్టుకొని ఆర్టీసీ బస్సు ఎక్కితే సూపర్ సిక్స్ హామీలు అమ లు కనిపిస్తోంది

**రాష్ట్ర వేర్ హౌస్ డైరెక్టర్ ఏ ఎం రంగనాథ్**

**వి కోట గరుడదాత్రి న్యూస్ ఏప్రిల్ 11**



తెలుగుదేశం ప్రభుత్వం అధికారం కోసం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు జరపలేదని, 22 నెలలుగా అభివృద్ధి సాగడం లేదని పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ విమర్శించడంపై వీకోట తెదేపా శ్రేణులు విరుచుకుపడ్డారు. శనివారం నాయక్ నేర్ గ్రామం నందు జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను 100 శాతం అమలు పరిచామని, తెలియాలంటే చీర కట్టుకొని ఆర్టీసీ బస్సు ఎక్కితే ఉచిత ప్రయాణం లభిస్తుందని రాష్ట్ర వేర్ హౌస్ డైరెక్టర్ ఏఎం రంగనాథ్ అన్నారు.మహిళలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు జరిపామన్నారు. కుటుంబంలో ఎంతమందిఉన్న ప్రతి విద్యార్థికి అమ్మవడి పథకాన్ని అమలు చేశామని, మీరు కేవలం ఒక్కరికి మాత్రమే ఇచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. ఆఖరకు మీ ఇంటికి కూడా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందాయి కదా? కబ్జాదారులు ఎవరు? దొంగ కేసులు బనాయించి మానసికంగా హింసించిన ఘనత నీది కాదా అని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాలలో వీకోట మండలానికి తమరు ఏమి చేశారో ప్రజలందరికి తెలుసని, ప్రజలతో మమేకమై అభివృద్ధి పరుగులు పెట్టిస్తుందన్నామ ని ఆయన అన్నారు.పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మీ ఊరికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని మూడు రోజులు పాటు నిర్వహించేసరికి నీకు చెమటలు పట్టాయి అంటూ ఎద్దేవా చేశారు. అన్నదమ్ముల మధ్య కలహాలు పెట్టి కుటుంబాల్ని విచ్ఛిన్నం చేసిన ఘనత నీది కాదా? అని ప్రశ్నించారు. గత ఏడు నెలలుగా నిరంతరాయంగా హంద్రీనీవా కాలువల ద్వారా చెరువులకు నీళ్ల మళ్లించి నింపుతున్న నీకు కనిపించడం లేదా అభివృద్ధి అనిప్రశ్నించారు. గతంలోనే చంద్రబాబు నాయుడు వీకోట వరకు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు తెప్పించారని ఈ విషయం ప్రజలందరికీ తెలుసు అన్నారు. మీ నాయకుడు ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి హంద్రీనీవా కాలువ నందు రెండు వైపులా మట్టి నింపి మధ్యలో నీటితో నింపి కుప్పానికి నీరు అందించిన ఘనత తనదేనని గెట్ ఓపెన్ చేసి వెళ్లిన సంగతి ప్రజలందరికీ తెలుసు అన్నారు. వీకోట లో ఉన్న తెలుగుదేశం నేతలు పుంగనూరు అల్లర్లలో పాల్గొన్నారని, ఇతర 25 కేసులు పెట్టించి 150 మందిని తప్పుడు కేసులతోహింసించిన ఘనత నీది కాదా? ఆఖరికి పత్రికా విలేకరుల సైతం కేసుల్లో ఇరికించి, ఇప్పటికి కోర్టు చుట్టూ తిరిగే విధంగా తప్పుడు కేసులు పెట్టి న సంస్కృతి నీది కాదా?నీ స్వగ్రామమైన తోటకనమా, పాపేపల్లి కాలనీ వద్ద తెలుగుదేశం ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేసి, మద్దిరాల గ్రామం వద్ద టెంపో ఢీకొని మీ శిలాఫలకం పడిపోతే మాపై నిరాధార ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.తమ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల సౌకర్యం కల్పించే నిమిత్తం ఈఏపీ నిధులను మంజూరు చేసి కల్వర్టులు నిర్మాణం, రోడ్డుపై కంకర పరిచామని, ఆ పనులను ఆపిన ఘనత ఎవరిది అన్నారు. వి కోట పట్టణం నందు షాదీ మహల్, అంబేద్కర్ భవన్, కోల్డ్ స్టోరేజ్, బీసీ భవన్, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి టిడిపి నిధులను మంజూరు చేసి పునాదులను వేయగా వాటిని ముందుకు సాగకుండా అడ్డుకున్నది ఎవరని సూటిగా ప్రశ్నించారు. వైసీపీ నేతకు చెందిన ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ ఉండడంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మూసి వేయించిన ఘనత నీది కాదా? నీవు గంగమ్మ ఏరును ఆక్రమించి లేఔట్ వేసి అమ్ముకోలేదా? దురాక్రమనకు పాల్పడేది నీవు? మేము కాదని వారు అన్నారు. చేయవలసిన అన్ని పనులు నీవే చేస్తూ టిడిపి పై బురద చల్లడం తమరికే సరిపోతుందన్నారు. మీ నిరాధార ఆరోపణలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి గారు కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం లేదని, మేము అడిగే వాటికి మీరు సమాధానం చెప్తే చాలు అన్నారు. తమరు హయాంలో చేపట్టిన కబ్జాలు, తప్పుడు కేసులు, ఇతర అరాచకాలకు సంబంధించి చాలా వరకు మేము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నావ్ అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, పలువురు తెదేపాశ్రేణులు ఉన్నారు.

## 40 వేల కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్

**పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**

**వి కోట గరుడదాత్రి న్యూస్ ఏప్రిల్ 11**

రాయలసీమలోని కడప,కర్నూలు,అనంతపురం,చిత్తూరు జిల్లాల్లో ఉద్యానవన పంటల సాగు, మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం 40 వేల కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. ఈ నిధులను రహదారులు, త్రాగునీరు, సాగునీరు, విద్యుత్, తదితర మౌలిక సదుపాయాలకు ఖర్చు చేయనున్నామన్నారు. చిత్తూరు జిల్లా నందు ఉద్యానవన పంటలు రైతుల అధికంగా చేస్తున్నారని, సరైన మౌలిక వసతులు కల్పిస్తే అధిక దిగుబడులు సాధించడంతోపాటు, ఎగుమతులు ప్రోత్సహించే నిమిత్తం ప్రభుత్వం ప్రణాళికలను రచించింది అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కాగానే గండికోట రిజర్వాయర్, హంద్రీనీవా కాలువ అనుసంధానంతో రాయలసీమ లోని చెరువులన్నీ నీటితో నిండిపోతాయని, దీంతో ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందన్నారు. ఈ ఏడాది హంద్రీనీవా కాలువ ద్వారా నీరు అందని ప్రతి చెరువుకు మొబైల్ లిఫ్ట్ ద్వారా నీటిని అందించే కార్యక్రమం జరుగుతోందని, గొలుసు కట్టు చెరువులకు సైతం అవసరమైన కాలువలతోవి నీటినందిస్తామన్నారు. ప్రతి ఇంటికి మినరల్ వాటర్ పైప్లైన్ ద్వారా అందించే నిమిత్తం 2880 కోట్ల రూపాయలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేయనున్నాయన్నారు. ప్రభుత్వం నుండి టెక్నికల్ అనుమతులు వచ్చాయని, టెండర్లు పిలవడంతో పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో జరిగే యుద్ధాల వలన వాణిజ్య పంటలకు గిట్టుబాటుధర పలకడం లేదని, కుప్పం నందు ఏర్పాటు అయిన వెంటనే ఈ ప్రాంత రైతులు మరింత అభివృద్ధి చెంది అవకాశం ఉందన్నారు. ఎక్కడైతే మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయో ఆ ప్రాంతం సత్వరమే అభివృద్ధి చెందేందుకు అవకాశం మెండుగా ఉంటుందన్నారు. గతంలో ఈ ప్రాంతం విద్యారంగం నందు వెనుకబడి ఉండడంతో ఆర్థికంగా పలువురు వెనుకబడి ఉండేవారని, ప్రస్తుతం ప్రతి ఇంటిలోనూ విద్యావేత్తలు ఉండడంతో ఆర్థికంగా కోలుకొని రైతులు వాణిజ్య పంటల ద్వారా అధిక ఆదాయం పొందేందుకు మార్గం సుగమాయమైందన్నారు. నైస్ రోడ్డుతో ఎయిర్పోర్ట్ రోడ్డును లింక్ చేయడం వలన బెంగుళూరు, చెన్నై పట్టణాలకు వాణిజ్య పంటలను గంటల వ్యవధిలో మార్కెట్కు తరలించే అవకాశం ఉందన్నారు. పలమనేరు



పట్టణం నందు 33 ఎకరాలలో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని, ఆ భూమికి సర్వే నంబర్ లేకపోవడంతో ఏడు నెలల పాటు ప్రభుత్వంతో చర్చలు జరిపి అవసరమైనటువంటి అన్ని రకాల చర్యలు తీసుకోవడంతో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కొత్త సర్వే నంబర్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆధునిక హంగులతో ఏర్పాటు అవుతున్న ఈ మార్కెట్ వలన పలమనేరు, కుప్పం,రెండు నియోజకవర్గ రైతులకు మరింత సౌకర్యం, గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉందన్నారు. వీకోట పట్టణానికి తూర్పు వైపున నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు ఏర్పాటుకు డిపిఆర్ సిద్ధమైందని, త్వరలోనే భూసేకరణ చేపట్టి పనులు ప్రారంభమవుతాయన్నారు. వీకోట పట్టణ పూరప్రజల చిరకాల వాంఛ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలవుతుందన్నారు. హార్టికల్చర్ హబ్ వలన ఈ ప్రాంత రూపురేఖలు మారిపోనున్నాయి. హంద్రీనీవా జలాల ద్వారా భూగర్భ జలాలు బాగా పెరిగాయని, ప్రతి ఏటా రైతులు కొత్త బోర్ల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించే వారిని ఇకపై ఆ అవసరం లేకుండా ప్రభుత్వం నీటిని అందించి అన్నదాతను ఆదుకుంటుందన్నారు.

## శక్తి టీమ్ మహిళా పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాలు

**మహిళల భద్రత, సైబర్ నేరాలపై విస్తృత ప్రచారం.**

**తిరుపతి/గరుడ ధాత్రి/ఏప్రిల్ 11**





తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, తిరుపతి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీమతి శ్రీలత గారి ఆధ్వర్యంలో శక్తి టీమ్ పోలీసులు రేణిగుంట ప్రాంతంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి టీమ్, రేణిగుంట రోడ్లోని జేకే ఎస్టేట్, బ్లూ డార్ట్, అమెజాన్, ఐఎఫ్బీ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలు, లోన్ యాప్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని కాల్స్, లింక్స్, వీడియో కాల్స్కు స్పందించకూడదని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నంబర్లు 112, 1930, 1972, 8099999977 గురించి వివరించారు. అలాగే, రేణిగుంట యునైటెడ్ ప్లాస్టిక్స్ పరిశ్రమ ప్రాంతంలో కార్మికులకు శక్తి యాప్ వినియోగం, మహిళల అక్రమ రవాణా, పని ప్రదేశాలలో వేధింపులు, గృహ హింస, ఓటీపీ మోసాలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలపై అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న తాజా ఘటనలను ఉదాహరణలుగా వివరించి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక రేణిగుంట సమీపంలోని డోరా ఫ్యాక్టరీలో మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి, మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న నేరాల నివారణ, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, పిల్లల కార్యకలాపాలపై తల్లిదండ్రులు పర్యవేక్షణ అవసరం వంటి అంశాలపై చైతన్యం కల్పించారు. అలాగే బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, అపహరణలు, సైబర్ మోసాలు, అనుమానాస్పద లింక్స్ మరియు వీడియో కాల్స్ ప్రమాదాల గురించి వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని శక్తి టీమ్ పోలీస్ వారు సూచించారు.

"Printed, Published and Owned by GURAM ASHOK KUMAR, Printed at M/s. Aruna Printers, H.NO. 20-4-34/G 3, Kothapalli, TIRUPATHI, Chittoor District, Andhra Pradesh and Published from H.No. 1-96, Yembakam Village, Nagalapuram Mandalam-517 589, Chittoor District, Andhra Pradesh. Editor : Guram Ashok Kumar, RNI : APTE L/2021/80255 Phone No. 9704019832, email id : ashokngp.ap@gmail.com.